బుధవారం
9-10-2024

సంపుటి : 20
సంచిక : 17
పేజీలు : 12, వెల : 4 రూ.
thecrimenewsd@gmail.com

Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



విలేకరులు కావలెను
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు మండల రిపోర్టర్లు కావలెను.
ది క్రైమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
వివరాలకు...
D. SAINATH REDDY...
6305584064


## కొలువుల పండుగ



**DSC - 2024**

**11,062 ఉపాధ్యాయ నియామకాలు**



**తేదీ**
09 అక్టోబర్, 2024
04:00 PM

**వేదిక**
ఎల్బీ స్టేడియం,
హైదరాబాద్

నియామక పత్రాలు అందజేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి
**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి** గారు

## ప్రజాపాలనలో నెరవేరుతున్న యువత కలలు

**6,956** — 31 జనవరి, 2024
నర్సింగ్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు

**441** — 07 ఫిబ్రవరి, 2024
సింగరేణిలో కారుణ్య నియామకాలు

**13,444** — 14 ఫిబ్రవరి, 2024
పోలీస్, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్, జైళ్ల శాఖ

**1,997** — 15 ఫిబ్రవరి, 2024
లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, పీజీటీలు

**5,192** — 04 మార్చి, 2024
లెక్చరర్లు, టీచర్లు, మెడికల్ సిబ్బంది

**687** — 26 సెప్టెంబర్, 2024
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు

**1,635** — 06 అక్టోబర్, 2024
లైబ్రేరియన్లు, పీఈటీలు, ఏఈఈలు, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు

**కొలువుల తెలంగాణ.. యువత భవితకు చిరునామా!**

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# భద్రకాళి బండ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- భద్రకాళి చెరువు, బొంది వాగు నాలా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్8** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ 31వ డివిజన్ న్యూ శాయంపేట భద్రకాళీ బండ్ పై వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించారు. ఉదయం వేళ వాకర్స్ తో కలిసి భద్రకాళి బండ్ ఆవరణ మొత్తం పరిశీలించారు.బొంది వాగు నాలా డైవర్షన్ పై ప్రత్యామ్నాయ మార్గం చేయాలనీ తెలిపారు. నగర ప్రజలకు ఆహ్లాదకరమైనా వాతావరణం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని, చెరువులను అక్రమణకు గురికాకుండా చూడాల్సిన అవసరం ప్రజలపై కూడా ఉన్నదని తెలిపారు. భద్రకాళి బండ్ సుందరికారణ పనులు వేగవంతం చేయాలని, భద్రకాళి చెరువు పరిసరా ప్రాంతం ఆక్రమణకు గురికాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రకాళి చెరువులో గుర్రపు డెక్క తక్షణమే అధికారులు అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ సమీపించిన వేళ భక్తుల ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు.వాకర్స్ తో సరదాగా ముచ్చటించారు.అనంతరం 31 వ డివిజన్ కనక దుర్గా కాలనీలోని కనక దుర్గ దేవాలయం అభివృద్ధి లో భాగంగా రోడ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ దేవి ఆలయంలో..
# ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్8**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ నయీమ్ నగర్ వాగ్దేవి కాలేజ్ ఆవరణలో ఉన్న శ్రీ సర స్వాతి దేవి ఆలయంలో వాగ్దేవి కాలేజీ గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ చందుపట్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత ఉత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి.

## పురుషోత్తంరెడ్డికి నివాళి



**కోదాడ ( అనంతగిరి) అక్టోబర్ 8**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, రాష్ట్ర నీటిపారుదల శాఖ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి ఇటీవల కాలంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని పరామర్శిస్తున్న నేపథ్యంలో అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల సైతం మంగళవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో ఉత్తంకుమార్ రెడ్డిని, వారి సతీమణి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని పరామర్శించి పురుషోత్తం రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కనగాల వీరయ్య, గ్రామ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, నాయకులు మర్రి సంతోష్, గాదె రామారావు, ఉయ్యాల వీరయ్య గౌడ్, శీలం నాగేంద్రబాబు, పూల దాసు రామయ్య,ఐతన బోయిన సురేష్ ఉన్నారు.

## క్యాన్సర్ రోగ నిర్ధారణపై
# నిర్లక్ష్యం చేయొద్దు

- క్రమపద్ధతిలో మందులు వాడేలా ప్రోత్సహించాలి
- ఓరియంటేషన్ శిక్షణలో డాక్టర్ సత్యేంద్రనాథ్




**జయశంకర్ భూపాలపల్లి** అనుమానిత క్యాన్సర్ రోగ నిర్ధారణపై నిర్లక్ష్యంచేయవద్దని, నిర్ధారణ, చికిత్సకు రిఫరల్ సెంటర్స్‌కు ఆలస్యం చేయకుండా పంపించడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా జరగబోయే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని డాక్టర్ సత్యేంద్రనాథ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ములుగు కార్యాలయంలోని మీటింగ్ హాల్లో అసంక్రమిత వ్యాధులపై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్నిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈనాటి శిక్షణ కార్యక్రమానికి, డబ్ల్యూహెచ్ఓ నుండి వచ్చిన డాక్టర్ సత్యేంద్రనాథ్ మాట్లాడుతూ 30 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికి రక్త పోటు, మధుమేహం, క్యాన్సర్ కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వివరాలను ఎన్సిడి ఆన్లైన్ , ఆయుష్మాన్ భారత్ పోర్టల్ లో పొందుపర్చాలన్నారు. రోగ నిర్ధారణ ఐన వారికి మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ కు మందుల పంపిణీ మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు చేసి ఆ మందులను క్రమ పద్ధతిలో వాడేలా ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ , అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ పవన్ కుమార్ ,జిల్లా పిల్లల ఆరోగ్యం ఇమినైజేషన్ అధికారి డాక్టర్ రణధీర్, కీటక జనిత టిబి నియంత్రణ అధికారి డాక్టర్ భవ్య శ్రీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి సంపత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్, మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, ఫార్మసిస్టులు, డిడిఎం, డిపిఓ మహిళా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08**
హనుమకొండ జిల్లా హాసన్ పర్తి మండల కేంద్రము లోని పెద్ద చెరువులో మంగళవారం ముదిరాజ్ కులస్తులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి హాసన్ పర్తి చెరువులో 80 వేల పిల్లలకు గాను తొలివిడతగా 40వేల చేప పిల్లలను చెరువులో వదిలివేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే,మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.హాసన్ పర్తి మత్స్యకారులసంఘం వారు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని శాలువాతో సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని అన్నారు. ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్య చరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్నాదని అన్నారు.దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు.అధిక మొత్తంలో చేపలు పెంపకం చేయడానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేప పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు. మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో కుంటలలో చేపల పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపితం కావాలని కోరారు.చేపల వేట కోసం వెళ్లిన మృత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మత్యశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ కులస్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ నర్సంపేటకి
# రెండవ పార్థివ దేహం అప్పగింత




**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో ని వరంగల్ 23 వ డివిజన్ వరంగల్ కొత్తవాడ నివాసి విష్ణు దాసు గోపాల్ రావు (65) అనారోగ్యం తో గ్రేటర్ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మంగళ వారం మరణించారు. కుటుంబ సభ్యులు, సోదరులు రామ్మోహన్ రావు, వెంకటేశ్వరరావు, మనుమడు, మనవరాలు విశాల భావంతో స్వచ్ఛందంగా నేత్ర, శరీర దానమునకు ముందుకు రాగా, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్ లో పార్థివ దేహాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ కి, అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ స్రవంతి, అనాటమీ సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి, సతీష్ కు పార్థివ దేహాన్ని అప్పగించనైనది.ఈ పార్థివ దేహం మెడికల్ విద్యార్థులకు వైద్య చదువుతోపాటు, శాస్త్ర పరిశోధనకు ఉపయోగపడుతుందని అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు.తదనంతరం వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణులు లక్ష్మణ్ ద్వారా నేత్ర కార్నియా సేకరణ నేత్రదానం చేయనైనది.ఈ నేత్రదానముతో ఇద్దరి అందులకు చూపునిచ్చిన వారైనారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట కు రెండవ పార్థివ దేహాన్ని అందించిన కుటుంబ సభ్యులకు, అసోసియేషన్ ప్రతినిధులకు ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ధన్యవాదములు తెలిపారు.పార్థివ దేహాన్ని ప్రస్తుతం కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ నందు ఎంబాలింగ్ (పార్థివ దేహంలో కెమికల్ తో కూడిన ఇంజక్షన్ ఇచ్చి శుద్ధి చేయడానికి) అప్పగించడం జరిగినది. నర్సంపేట మెడికల్ కాలేజీలో ఈ సౌకర్యం ప్రస్తుతం లేనందున కేఎంసీల అప్పగించడమైనది. ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు శంకరమూర్తి, పద్మ, ప్రజ్ఞ,అసోసియేషన్ అధ్యక్షులు కె మల్లారెడ్డి, డి రాజమౌళి, ఉపాధ్యక్షులు కే శంకర్ రావు యాదవ్, ప్రధాన కార్యదర్శి మొహీనుద్దీన్, జాయింట్ సెక్రటరీ, సలహాదారు, డాక్టర్ ఎ రాజేంద్రప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

- జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో టీఎన్జీఓఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మహిళా ఉద్యోగులు వివిధ రూపాల్లో అలంకరించిన బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటలు పాడి, ఆడి కలెక్టరేట్ కు పండుగ శోభను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని, ఆ గొప్పతనం బతుకమ్మ పండుగలో కనబడుతుందన్నారు. బతుకమ్మ అంటే ఒక శక్తి అని ఆ శక్తిని పూల ద్వారా పూజిస్తూ తెలంగాణలో బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నామన్నారు. ఈ ఉత్సవాల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని, జిల్లా ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర సంపత్ రావ్ , జిల్లా కల్లెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, ములుగు తహసిల్దారు విజయ్ భాస్కర్, డిడబ్ల్యుఓ శిరీష, టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మేడి చైతన్య , అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారి లాల్ నాయక్, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు




**కోదాడ, అక్టోబర్ 8**
పట్టణంలోని శ్రీనివాస నగర్ లో శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మా కమిటీకి అనేకమంది దాతలు సహాయ సహకారాలు అందించడం వలన వినాయక చవితి ఘనంగా నిర్వహించాము. వాటితోటే ఈ బతుకమ్మ సంబరాలు కూడా మహిళల కోరిక మేరకు నిర్వహిస్తున్నాము. మాకు సహకరిస్తున్న వార్డు పెద్దలకు, వివిధ హోదాలో ఉన్న నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మహిళలు రంగురంగుల పూలతోటి తయారు చసిన బతుకమ్మలను తీసుకు వచ్చి నృత్యాలు చేశారు. ఈ బతుకమ్మ సంబరాలు విద్యుత్ కోతలతో కొంత మేరకు ఇబ్బందులు పడిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి అని మహిళలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 54 కేజీల గంజాయి స్వాదీనం





**చౌటుప్పల్, అక్టోబరు 8**
అక్రమంగా తరలిస్తున్న 54 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పంతంగి టోల్ ప్లాజా వద్ద మంగళవారం భువనగిరి ఎస్ఓటి బృందంతో కలిసి వాహనాన్ని తనిఖీ చేస్తుండగా, ఎంహెచ్02సిబి1335 నెంబర్‌గల కారులో తరలిస్తున్న గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. మహారాష్ట్ర నాసిక్ జిల్లా దూగావ్ గ్రామానికి చెందిన ప్రకాష్ జ్ఞానేశ్వర్ జాదవ్ (24), కంకూరి గ్రామానికి చెందిన నవనాథ్ బాబన్ మోహితే(34), రాజంగావ్ గణపతి ధర్మ అక్షోబా తువార్ (50) నిందితుల నుంచి కారుతో పాటు 4 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# పూలను పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలో ఉంది

- మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు
- డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్, వైద్యాధికారి గుగులోత్ రవి నాయక్



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 08(నినాదం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో పూలను పూజించే సంస్కృతి ఉందని డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ అన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ హాస్పిటల్లో వైద్య అధికారి గుగులోత్ రవి నాయక్ ఆధ్వరంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళా సిబ్బందులు బతుకమ్మను వివిధ రకాల పూలతో అందంగా అమర్చి ఆడి పాడారు.డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ కూడా సిబ్బందిలతో కలిసి బతుకమ్మ ను ఆడారు.బతుకమ్మను దేవతగా కొలిచి భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా తెలంగాణ లో ఆడపడుచులు ఆ పండుగను జరుపుకుంటారన్నారు. మహిళలు చైతన్యం పెరిగి అందరూ ఒకే చోట కలిసిమెలిసి ఆనందంగా ఉండడానికి ఈ పండగ దోహదపడుతుందన్నారు. అతివేగంగా టెక్నాలజీ మారుతున్న కాలంలో భవిష్యత్ తరాల వారికి కూడా బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించడం జరుగుతుందన్నారు.నేటి యువత కూడా బతుకమ్మ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకోవాడానికి ముందుకు వస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డి పి హెచ్ ఎన్ మంగమ్మ,నర్సింగ్ సూపర్డెంట్ విజయలక్ష్మి, సూపర్వైజర్ సుదర్శన్,లక్ష్మి,మాధవి,స్టాఫ్ నర్సులు,ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన
# మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8**
కనక దుర్గాదేవి ఆశీస్సులు వార్డు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని పుర వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు. మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో ఏర్పాటు చేసిన కనకదుర్గ దేవి విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. మహిళలు ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గోనె అశోక్ , ఉత్సవ సమితి సభ్యులు గోనె విజయ, రేబెల్లి సుజాత, నాగమ్మ, బుక్క వెన్నెల,రమ్య ,శ్రీశైలం, గోపి, నవీన్ ,ప్రవీణ్,ఉపేందర్ ,మధు ఇతరులు పాల్గొన్నారు.

# నీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించాలని అధికారులకు ఆదేశం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం, గాంధీ నగర్ లోని నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ప్రతి రోజు జరుగుతున్న నీటి సరఫరా, మంచినీటి పరీక్షల నిర్వహణ మరియు నీటి శుద్ధి ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించేందుకు ఈ కేంద్రం నుండి ప్రతి రోజు 30 ఎం.ఎల్.డి నీటిని గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగళ్లపల్లి భూపాలపల్లి మండలాల్లో 196 ఆవాసాలకు శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొల్ల బుద్దారం మంచినీటి శుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 9.ఎం.ఎల్.డి నీటిని మల్హర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ఆవాసాలు కలిపి మొత్తం 15 ఆవాసాలకు, అలాగే కోనంపేట నీటి శుద్ధి కేంద్రం నుండి మల్హర్, భూపాలపల్లి మండలాల్లోని 23 ఆవాసాలకు సురక్షిత శుద్ధి చేసిన మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించడం ప్రధాన బాధ్యతని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రిజర్వాయర్ల నుండి తీసుకున్న నీటిని నీటి శుద్ధి కేంద్రాల్లో శుభ్రపరచి, అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సరఫరా వస్తే ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. సెంట్రల్ లాబ్ ఏర్పాటు ద్వారా జిల్లా పరిధిలోని అన్ని నీటి శుద్ధి కేంద్రాల పరీక్షలు నిర్వహణకు సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి రోజు క్రమం తప్పక మంచినీటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణ వివరాలు రిజిస్టర్లలో నమోదులు పరిశీలించారు. ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణాల్లో మంచి నీటి పైపు లైన్లు దెబ్బతింటున్నాయని ఆయా శాఖల అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టు సమాచారాన్ని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు రహదారుల నిర్మాణాల ప్రతిపాదనలు రూపకల్పనలో మిషన్ బగీరథ వ్యయాన్ని చేర్చాలని సూచించారు. మంచినీటి సరఫరాకు అవసరమయ్యే నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి వివిధ అంశాలను పర్యవేక్షించి, సమర్థవంతమైన నిర్వహణ అలాగే నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి వాటి ఆచరణీయతను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ మాణిక్యాలరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, డిఈ సంధ్యారాణి, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికే మహిళాశక్తి క్యాంటీన్లు

- ఆహారపదార్థాలు అమ్మ చేతి వంటలా ఉన్నాయని అభినందన
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారికి ఋణ సదుపాయాలు అందించి ఆదాయాబివృద్ది కార్యక్రమం చేపట్టుటకు ప్రణాళికలను సిద్దం చేసినట్లు తెలిపారు. మహిళా సాదికారతను సాధించుటకు రాబోయే 5 సంవత్సరాలలో చిరు వ్యాపారాలను ప్రోత్సహిస్తూ సంఘ సభ్యులకు నైపుణ్యం శిక్షణ ప్యాకింగ్ మరియు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ను నెలకొల్పనున్నట్లు తెలిపారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ కాంటీన్లు లో వివిధ రకాల.పోషకాలు కలిగిన ఆహార పదార్థాలతో పాటు నాణ్యతకు మారుపేరుగా మహిళా శక్తి క్యాంటీన్‌లు ఉండనున్నట్లు తెలిపారు. కాంటీన్లులో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు రుచి చూసిన వారు ఆహారపదార్థాలు అమ్మ చేతి వంటలా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వినేశ్ ఫోగట్ సంచలన విజయం

**జులానా నుంచి 4వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపు**




చండీఘడ్ : హర్యానాలో కాంగ్రెస్ గెలుపు ఆశలు సఫలం కాకపోయినా.. అందరి దృష్టిని ఆకర్షించిన జులానా సీటులో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫోగట్ ఘన విజయం సాధించారు.


# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

బుధవారం, అక్టోబర్ 09, 2024 | సంపుటి - 20 | సంచిక 17 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



**విలేకరులు కావలెను**

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064




## త్వరలో విద్యుత్ శాఖలో
# ఖాళీల భర్తీ

### యధావిధిగా ప్రమోషన్లు కల్పిస్తున్నాం

- లైన్‌మెన్లు సరిగా పనిచేసి మన్నన పొందాలి
- విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్
- ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటి సిఎం భట్టి సమీక్ష

**విద్యుత్ శాఖ నుంచి త్వరలో భారీ నోటిఫికేషన్ రాబోతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేస్తామని ప్రకటించారు. విద్యుత్ శాఖలో ప్రమోషన్లు లేక అధికారులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చామని వివరించారు.**

ఖమ్మం :

ఎక్కడ కూడా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు వేలాడి ఉండకూదన్నారు. అధికారులు సీరియస్‌గా తీసుకుని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఎంత చర్యలు తీసుకున్నా క్షేత్రస్థాయిలో లైన్ మెన్ల ప్రవర్తన సరిగా లేకపోతే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంధన శాఖలో పనిచేసే ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలో కొత్త స్కీమ్ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కరెంట్ ట్రిప్ కాకుండా అవసరం మేరకు ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉన్నదని, దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 5లో

## హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి

**ముచ్చటగా మూడోసారి హర్యానాలో ప్రభుత్వం**

**90 స్థానాల్లో 48 సీట్లు సాధించి సంపూర్ణ ఆధిక్యం**

**మరోమారు విపక్షపాత్రకు పరిమితమైన కాంగ్రెస్**



చండీఘర్ : హర్యానాలో ముచ్చటగా మూడోసారి బీజేపీ విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ ఎవరు ఊహించని విధంగా కాషాయ పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 సీట్ల విజయ ఢంకా మోగించి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 46 సీట్ల మార్క్‌ను క్రాస్ చేసింది. తద్వారా మరోసారి హర్యానా గడ్డపై బీజేపీ జెండా రెపరెపలాడనుంది. 5లో

## అట్టహాసంగా జాతీయ చలన చిత్ర అవార్డులు

**రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న చిత్ర ప్రముఖులు**




న్యూఢిల్లీ : భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. 70వ నేషనల్ సినీ అవార్డ్స్ ప్రదానోత్సవం.. న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది.



### అన్నివర్గాల అభ్యున్నతే
## ప్రభుత్వ లక్ష్యం

**పాలేరులో ఉచిత చేపపిల్లల పంపిణీ చేసిన పొంగులేటి**

ఖమ్మం :

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు ప్రాజెక్టులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. త్వరలోనే ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందన్నారు. 5లో

## ప్రజాస్వామ్యానికి పట్టంకట్టిన కాశ్మీర్



### కాశ్మీర్‌లో కాంగ్రెస్ కూటమికి సంపూర్ణ మెజార్టీ

- నేషనల్ కాన్ఫరెన్స్‌కు 42 సీట్లు..కాంగ్రెస్‌కు 6
- ఒమర్ సిఎంగా ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం

శ్రీనగర్ : జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి మెజారిటీ మార్క్‌ను దాటి అధికార పీఠాన్ని ఖాయం చేసుకుంది. ఏకైక పెద్ద పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లు కైవసం చేసుకోగా, భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు, మరో భాగస్వామ్య పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 48 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కూటమి దక్కించుకుంది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పూర్తి స్థాయిలో తమ సత్తాను చాటుకుంది. ఎన్‌సీ పార్టీ సొంతంగా 42 సీట్లు గెలుచుకోవడం, ఒమర్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. 2009 నుంచి 2015 వరకూ ఆయన గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో బుద్గాం, గందర్‌బల్ నియోజకవర్గాల నుంచి ఒమర్ పోటీ చేయగా, రెండింట్లోనూ ఆయన విజయం సాధించారు. 5లో

## రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

### సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నాం

- స్క్రాప్ పాలసీ అధ్యనంతో ఇక్కడా అమలు
- ప్రమాదాల నివారణకు కఠినంగా ట్రాఫిక్ రూల్స్
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకు వస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తున్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుండడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు.**



హైదరాబాద్ : జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపింగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు. 5లో




## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

- ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియ చేశారు. 10వ తేదీన నిర్వ హించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష



- ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు అన్యాయం
- జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ఆందోళన
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్య గోచరంగా మార్చింది అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను హరీశ్‌రావుకు తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజేస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయక పోవడం మూలంగా.. టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు 5లో

# సంపాదకీయం

## కాశ్మీర్ ఫలితాలు బిజెపికి దెబ్బ!

కేంద్రంలోని బిజెపి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నా ..ప్రజలు పెద్దగా ఆమోదించడం లేదు. ప్రజలు వాటిని గుర్తించడం లేదు. ప్రజలు తమ జీవికకు సంబంధించి మాత్రమే ఆలోచిస్తారు. దేశం గురించి ఆలోచించే స్థితిలో లేరు. అందుకే దేశం రెండువేల ఏళ్ల పాటు పరాయిపాలనలో మగ్గింది. దేశం ముక్క చెక్కలయ్యింది. అయినా ప్రజల్లో ఇది నా దేశం అన్న భావన రావడం లేదు. ఇజ్రాయిల్ తరహాలో ఇది నా జన్మభూమి అన్న భావన కలగడం లేదు. దేశంతో ఉన్న అనుబంధం తెగిపోవడమే ఇందుకు కారణం. విభజన సమయంలో ప్రజలు తిరుగుబాటు చేయలేక పోయారు. స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున సాగినా స్వరాజ్యం సిద్ధించడంలో ఆలస్యానికి ప్రజల్లో పట్టుదల లేకపోవడమే కారణమని విశ్లేషకుల అభిప్రాయం. ఇదంతా ప్రస్తావన ఎందుకంటే..కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు.. అయోధ్యలో రామజన్మభూమిలో రామాలయ నిర్మాణం తరవాత జరిగిన ఎన్నికలను విశ్లేషించినప్పుడు ఈ విషయం స్పష్టంగా గోచరమయ్యింది. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పూర్తిగా అధికారం పొందలేకపోయింది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రలజు బిజెపియేతర పార్టీలకు పట్టం కట్టారు. ఇలా ఎందుకు జరుగుతుందో అని బిజెపి పాలకులు లెక్కలు వేయడం లేదు. 370 రద్దు చేసిన తరవాత కాశ్మీర్ తప్ప దేశంలోని మిగతా ప్రాంతాల ప్రజలు హర్షించారు. అయోధ్య ఆలయ నిర్మాణం తరవాత కూడా దేశమంతా, ప్రపంచమంతా హర్షించింది. కానీ ఓట్లు మాత్రం బిజెపికి పడలేదు. ఇక్కడ ఓట్లు వేరు..విధాన నిర్ణయాలు వేరని బిజెపి గుర్తించడం లేదు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవలసిందే. అలాగే ప్రజల బాగోగులు, వారి సమస్యలను కూడా చర్చించా ల్సిందే. కానీ బిజెపి అలా చేయడం లేదు. దీంతో ప్రజలు బిజెపి నిర్ణయాలను స్వాగతించినా..ఓట్లను మాత్రం వేయడం లేదు. ఈ విషయంలో బిజెపి అధ్యయనం చేయడం లేదనే చెప్పాలి. ప్రజలకు మెరుగైన పాలన అందించడం వేరు..విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం వేరని గుర్తించలేకపోతోంది. ప్రజలకు కావాల్సింది బతకడానికి అనువైన పరిస్థితులు. పనిచేసుకునేలా ఉపాధి అవకాశాలు రావాలి. పరిశ్రమలు రావాలి. విద్య, వైద్య రంగాల్లో పరిస్థితులు మెరుగు పడాలి. పన్నుల హేతుబద్ధీకరణ జరగాలి. పేదలు నేరుగా పాఠశాలలకు వెళ్లి చదువుకోగలగాలి. జబ్బు చేస్తే నేరుగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించు కోగలగాలి. అలాంటి వాటిపై దృష్టి పెట్టడంలో బిజెపి పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. విద్యావైద్య రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. రవాణా సౌకర్యాలు మెరుగు పడాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలగాలి. ఇవన్నీ చేసేందుకు అవసర మైన నిధులు కేటాయించాలి. రవాణా ధరలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. రూపాయికి విలువ లేని కాలమిది. వంద రూపాయాలకు భోజనం దొరకని గడ్డుకాలమిది. ఇలా ఎందుకు జరుగుతుందో..ఎందుకు దరలు విపరీతంగా పెరుగుతున్నాయో అన్న విషయాలపై కేంద్రం చర్చించడం లేదు. విశ్లేషించడం లేదు. ఇకపోతే ఉపాధి కోసం సొంతంగా కాళ్లపై నిలబడాలనుకునే వారికి రుణాలు విరివిగా దక్కాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలు తక్కువ వడ్డీలకు దక్కాలి. పనిచేసేందుకు అవకాశాలు రావాలి. కానీ అలా జరగడం లేదన్న విషయం గుర్తించి నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపతేం చేసే దిశగా ప్రయత్నాలు సాగడం లేదు. మోడీ మాటలు కోటలు దాటడం లేదు. అందమైన మాటలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని గుర్తించాలి. అందుకే వ్రతం చెడినా ఫలితం దక్కలేదన్న సామెత ఇప్పుడు బీజేపీకి సరిగ్గా సరిపోతుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో,నేటి జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు చూస్తే ఇదే స్పష్టం అవుతుంది. 500 ఏళ్ల హిందువుల కల అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టినా, ఆర్టికల్ 370 రద్దు చేసినా బీజేపీకి చేదు ఫలితం ఎదురైంది. రామ మందిరాన్ని కట్టించి హిందువుల చిరకాల కోరికను నిజం చేసి చూపించారు ప్రధాని మోదీ. అవాంతరాలు, అడ్డంకులు..కోర్టు కేసులు..వివాదాలు అన్నీ ఒక్కొటిగా దాటుకుని భవ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేశారు. రాముడి ప్రతిష్ఠ జరిపారు. దేశమంతా హర్షించింది. అయోధ్య రాముడి సమస్యకు ఇన్నాళ్లకు ఓ పరిస్కారం దక్కిందని దేశ ప్రజలు సంతోష పడ్డారు. అయితే రామ మందిరం నిర్మాణం పూర్తి చేశామన్న ఉత్సాహంతో లోక్ సభ ఎన్నికలకు దిగిన బీజేపీకి ఊహించని షాక్ తగిలింది. అయోధ్య అసెంబ్లీ ఉన్న ఫైజాబాద్ లోక్ సభ నియోజకవర్గాన్ని ఇండీ కూటమిలోని సమాజ్ వాదీ పార్టీ గెలుచుకుంది. అంటే ఇన్నేళ్ల కలను తీర్చిన అయోధ్య ప్రజలు చుట్టు పక్కల నియోజకవర్గాల వాళ్లు బీజేపీని తిరస్కరించారు. ఇది బీజేపికి ఊహించని షాక్ అని చెప్పవచ్చు. అంటే అయోధ్య ఆలయం వద్ద చుట్టుపక్కల ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. అయోధ్ అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన వారు ఆనందంగా లేరు. వారికి తగిన పరిహారం దక్కలేదు. తాజాగా రెండో షాక్ తగిలింది. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌ను పూర్తిగా భారత్‌లో విలీనం చేసినా ఫలితలం లేకుండా పోయింది. కారణం అప్పటికే అక్కడి హిందువులను తన్ని తరిమేశారు. దీంతో అక్కడ పూర్వం నుంచి ఉంటూ వచ్చిన హిందువులు, పండిట్లను కాశ్మీర్‌కు తిరిగి తీసుకుని రాలేక పోయారు. ఆర్టికల్ 370 రద్దు కోసం బీజేపీ ప్రభుత్వం ఏళ్లుగా వ్యూహం పన్నింది. ఫలితంగా కశ్మీర్ రాష్ట్రం హోదా కోల్పోయి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. జమ్ము కశ్మీర్ , లద్దాఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలు కొత్త ప్రయాణం మొదలు పెట్టాయి. 370 రద్దు తర్వాత తొలిసారిగా అక్కడ ఎన్నికలు జరిగాయి. పాకిస్థాన్ కబంధ హస్తాల్లోనూ..వేర్పాటు వాద శక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్న కశ్మీర్‌ను పూర్తిగా దేశం చేతుల్లోకి తెచ్చుకునేలా.. చేసిన చర్యకు దేశభక్తితో ప్రజలంతా ఉప్పొంగిపోయారు. కానీ స్థానికంగా ఉన్నవారు మాత్రం పాక్ మనస్థత్వం నుంచి బయటపడలేదు. అందుకే అక్కడి ప్రజలు బీజేపీకి పట్టం కట్టలేదు. ఛాందసవాద పార్టీలకే ప్రజలు ఓటేశారు. పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోదీని గద్దె దింపాలని కాంగ్రెస్ దేశంలోనే చాలా విపక్షాలు ఏకం చేసి ఇండీ కూటమిగా ఏర్పడ్డాయి. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఊహించనంత పోటీ ఇచ్చింది కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమి. సొంతంగా 99 ఎంపీ స్థానాలు గెలుచుకుని బీజేపీ ఆధిక్యాన్ని తగ్గించటమే కాదు..పార్లమెంటులో బీజేపీ ఆటలు సాగే అవకాశం లేనంత పెద్దశక్తిగా నిలబడింది. మొత్తంగా ప్రజలు నిత్యం ఎదురయ్యే సమస్యలకే ప్రాధాన్యం ఇస్తారని పాలకులు గుర్తించాలి. 370 ఆర్టికల్ రద్దు చేసినా ఇంకా అక్కడి ప్రజలు ఛాందసవాద పార్టీల గుప్పటి నుంచి బయటపడలేదు. దీనిని గుర్తించి బిజెపి తగు నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. విజయగర్వంతో కాకుండా వివేచనతో అడుగులు వేయకపోతే ఈ విజయాలు కూడా దక్కవని బిజెపి నాయకత్వం గుర్తిస్తే మంచిది.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



### మోహినీ అవతరాంలో దర్శనమిచ్చిన శ్రీవారు
### మాడవీధుల్లో స్వామిని దర్శించి తరించిన భక్తులు

తిరుమల : తిరుమల తిరుపతి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన మంగళవారం శ్రీ వేంకటేశ్వర స్వామివారు విశ్వ సుందరి మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి, మిరుమిట్లు గొలిపే ఆభరణాలు ధరించి, చక్కగా అలంకరించబడిన పల్లకిపై కూర్చొని.. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ÷రిళిహిని అవతారంలో పక్కనే తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై నాలుగు మాడ వీధుల్లో గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాల నడుమ భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ దర్శనం ఇచ్చారు శ్రీవారు. బ్రహ్మోత్సవాల్లో ఈ రోజు కీలక ఘట్టం గరుడ సేవ ఉండనున్నందున తిరుమల కొండ భక్తులతో కిటకిలాడుతోంది. మరోవైపు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. శీవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ వకుళమాత రెస్ట్ హౌస్ వరకు ఉంది. తిరుమల పీఠాధిపతులు, టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, ఇతర ముఖ్య అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి 9 గంటల నుంచే తిరుమల ఘాట్ రోడ్డులో బైక్స్ లకు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారు. మరోవైపు తిరుమలలో గ్యాలరీల్లో సుమారు 2 లక్షల మంది భక్తులు వాహన సేవను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. తిరుమలలోని ప్రధాన కూడళ్లలో 28 భారీ ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేసిన టిటిడి. కొండపై ఎక్కడున్నా భక్తులు గరుడసేవను తిలకించేలా ఏర్పాట్లు చేసింది. పోలీసు, టీటీడీ విజిలెన్స్, అక్టోపస్, బాంబ్ డిస్పోజబుల్ సిబ్బందితో కలిపి 7 వేల తో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 2700 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలను ఆట కట్టించేందుకు సాంకేతికత ను వినియోగిస్తోంది చిన్నారులు, వృద్ధులు, మానసిక వికలాంగులు తప్పిపోతే గుర్తించేందుకు 10 చోట్ల జియో ట్యాగింగ్ ను కూడా టీటీడీ ఏర్పాటు చేసింది.

# విజయనగరం ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు



### పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్
### జిల్లా ఖ్యాతిని విస్తరించేలా చేస్తామని ప్రకటన

విజయనగరం : విజయనగరం జిల్లా ఖ్యాతి ఇనుమడించేలా విజయనగరం ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మన వైభవాన్ని దశదిశలా చాటేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి మంత్రి శ్రీనివాస్ ఉత్సవ వేదికలను మంగళవారం పరిశీలించారు. ముందుగా విజ్జీ స్టేడియంను సందర్శించారు. నూతనంగా నిర్మితమైన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను పరిశీలించి, ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్ సదుపాయం కోసం 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కేటింగ్ ట్రాక్‌ను, వాలీబాల్ కోర్టును, పోటీలు నిర్వహించే క్రీడామైదానాన్ని, క్రికెట్ స్టేడియంను పరిశీలించారు. ఫ్లడ్ లైట్లు, నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్టేడియం నుంచి స్కేటింగ్ ట్రాక్‌కు మెట్లు నిర్మించాలని సూచించారు. కోట వెనుకభాగంలో జరుగుతున్న సుందరీకరణ పనులను మంత్రి పరిశీలించారు. అక్కడ లేజర్‌షో ద్వారా విజయనగరం చరిత్రను వివరించనున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. ఆ ప్రాంతాన్ని అందంగా, అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. అనంతరం మాన్సాస్ గ్రౌండ్‌లోని సరస్ డ్వాక్రా ఎగ్జిబిషన్ ఏర్పాట్లను పరిశీలించారు. పుష్పప్రదర్శన స్టాల్, సాంస్కఅతిక కార్యక్రమాల వేదికలను సందర్శించారు. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది రాకుండా అక్కడ స్థలాన్ని చదునుచేసి, సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. ఈనెల 10వ తేదీన ప్రారంభం కానున్న అఖిలభారత డ్వాక్రా బజార్ (సరస్) పోస్టర్లను, పాంప్లేట్లను ఈ సందర్భంగా మంత్రి ఆవిష్కరించారు. విజయనగరం జిల్లా ఖ్యాతి ఇనుమడించేలా, గత వైభవాన్ని చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్తరాంధ్రస్థాయి క్రీడాపోటీలను విజ్జీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడా సౌకర్యాలతోపాటు, క్రీడాకారులకు వసతి సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. మైదానానికి చేరుకొనేందుకు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణం పూర్తయిన మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంను త్వరలో క్రీడామంత్రి చేత ప్రారంభింపజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. దాదాపు 95 శాతం నిర్మాణం పూర్తయిన ఈ ఇండోర్ స్టేడియంను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, గత ఐదేళ్లలో ప్రారంభించలేకపోయిందని విమర్శించారు. జిల్లాల ఏర్పాటైన క్రీడా పాఠశాలను కడప తరలించుకుపోయినా, అప్పటి నాయకులు ఎందుకు అడ్డుకోలేకపోయారని ప్రశ్నించారు. యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంచేందుకు, క్రీడా పాఠశాలను జిల్లాకు తిరిగి రప్పిచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు, యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని మంత్రి కోరారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విజ్జీ స్టేడియంను తీర్చిదిద్ది, పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎంఎల్ఏ అదితి గజపతిరాజు చెప్పారు. 1985లో విజ్జీ స్టేడియంను ప్రారంభించారని, అప్పట్లోనే ఎంతో దూర దృష్టితో మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు పిపిపి విధానంలో ఈ స్టేడియంను అభివృద్ధి చేసేందుకు సంకల్పించారని తెలిపారు. యువత తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొనేందుకు, పోలీస్, ఆర్మీ, రిక్రూట్‌మెంట్లకు సిద్ధం అయ్యేందుకు ఈ స్టేడియం ఎంతగానో దోహదం చేస్తోందని చెప్పారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కళ్యాణచక్రవర్తి, ఏపిడి సావిత్రి, జిల్లా క్రీడాభివఅద్ది అధికారి వెంకటేశ్వర్రావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఐవిపిరాజు, ఇతర అధికారులు, కోచ్‌లు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఫలితాల్లో ఆప్‌కు ఆశాభంగం

### రెండు రాష్ట్రాల్లోనూ భంగపాటు

న్యూఢిల్లీ : హరియాణా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. హరియాణాలో బీజేపీ దూసుకెళ్తుండగా.. జమ్మూ కశ్మీర్‌లో ఇండియా కూటమి హవా కొనసాగిస్తోంది. అయితే రెండు రాష్ట్రాల్లో ఒంటరిగా బరిలో దిగిన ఆమ్ ఆద్మీ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ తమ పరిధిని విస్తరించుకోవాలని చూసిన ఆప్‌కు ఆశాభంగం తప్పలేదు. జమ్మూ, హరియాణా రెండు రాష్ట్రాల్లో ఒక్క స్థానంలోనూ ఆప్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఇప్పటికే ఢిల్లీలో బీజేపీ నుంచి సవాల్ ఎదుర్కుంటున్న ఆమ్ ఆద్మీ పార్టీకి ఈ ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయని అనుకోవచ్చు. మరికొద్ది రోజుల్లో మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలతో పాటు ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హరియాణా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన ఫలితాలు ఆప్‌నకు నిరాశ కలిగించడం సాధారణమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. హరియాణాలో తొలుత కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు జరిగినా సీట్ల పంపకం తేడాతో కాంగ్రెస్‌తో ఆప్ విబేధించింది. రెండు రాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో ఆప్ తమ అభ్యర్థులను బరిలోకి దించి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. తద్వారా ఓట్ల చీలికతో పరోక్షంగా ఎన్డీఏ కూటమికే ఆప్ పోటీ మేలు చేసిందన్న విమర్శలు ఎదుర్కుంటోంది.

# పరాశక్తి నవరూపాలు

ప్రథమం శైలపుత్రీ చ
ద్వితీయం బ్రహ్మచారిణీ
తృతీయం చంద్రఘంటేతి
కూష్మాండేతి చతుర్థకం
పంచమం స్కందమాతేతి షష్ఠం
కాత్యాయనీతి చ సప్తమం
కాళరాత్రీ చ మహాగౌరీతి
చాష్టమం నవమం సిద్ధిదాత్రీచ
నవదుర్గాః ప్రకీర్తితాః శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంటా, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాత్రి ఇలా వరుసగా తొమ్మిది రోజులు అమ్మవారిని తొమ్మిది రూపాలలో కొలుస్తారు. ఈ తొమ్మిది అవతారాలూ వేరుకావు. దుర్గాదేవి తొమ్మిది భేదాలే శైలపుత్రి మొదలుగా ఉన్న తొమ్మిది శక్తులు. దుర్గాదేవి నవరూపాలు ధరించడం వెనుక ఉన్న ఆంతర్యం తెలుసుకుంటూ, భక్తిశ్రద్ధలతో యథాశాస్త్రం వ్రతాన్ని ఆచరిస్తే అమ్మ అనుగ్రహం లభిస్తుంది. మొదట భౌతిక సుఖాలు పొంది, కొంతకాలానికి అంతఃకరణ శుద్ధి ఏర్పడి సచ్చిదానంద రూపమైన నిత్యశుద్ధ బుద్ధ స్వభావమైన మోక్షాన్ని అందుకోగలుగుతాం.



ఆధ్యాత్మికం

# త్వరలో విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీ

అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ లబ్ది కోసం మూసీ ప్రక్షాళనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లాంటి వాళ్లు పదేళ్లపాటు అబద్దాలు చెప్పిచెప్పి తమ లాగే అందరూ ఉంటారని అనుకుంటున్నారు. మూసీపై క్యాబినెట్‌లో చర్చించే నిర్ణయం తీసుకున్నారా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, చర్చ లేకుండా ఇంత పెద్ద నిర్ణయం ఎలా తీసుకుంటామని భట్టి మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కరే నిర్ణయాలు తీసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అలాగే ఉంటుందని జగదీశ్ రెడ్డి అపోహపడుతున్నారని భట్టి విమర్శించారు. తమది ప్రజా ప్రభుత్వమని, ప్రజాస్వామ్య ప్రభుత్వమని డిప్యూటీ సీఎం చెప్పారు. మూసీని శుద్ధి చేసి హైదరాబాద్ నడిబొడ్డున స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా సుందరీకరణ చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణ చేస్తామని చెప్పి చేయలేదని, ఆ పార్టీ నేతలకు కమిట్మెంట్ లేదని భట్టి ఆరోపించారు. మూసీని సుందరీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూసీ నిర్వాసితులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనీయబోమని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు. వారికి నివాసాలు ప్రభుత్వం నిర్దేశిరచిన చోట ఏర్పాటు చేస్తే జగదీశ్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెద్దల్లా తాము ఎవరినీ కలవనీయకుండా గడీలలో లేమని ఎద్దేవా చేశారు. సలహాలు ఇవ్వాలంటే తమ ఎదుటకు వచ్చి ఇవ్వొచ్చని చెప్పారు. పచ్చ కామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందని, బీఆర్ఎస్ నేతలు మాటలూ అలాగే ఉన్నాయంటూ భట్టి ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళనకు రూ.1.50లక్షల కోట్లు ఖర్చంటూ ప్రచారం చేస్తున్నారని, అసలు అంత ఖర్చు చేస్తు?న్నట్లు ఇంకా నిర్ణయించలేదని ఆయన చెప్పారు. పనులకు సంబంధించి ఇంకా డీపీఆరే సిద్ధం కాలేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని హితబోధ చేశారు. మరోవైపు ఇటీవల వచ్చిన భారీ వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు భట్టి తెలిపారు. వరదల సమయంలో రేయింబవళ్లు కష్టపడి సేవలందించిన విద్యుత్ శాఖ సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి అభినందించారు.

## వినేశ్ ఫోగట్ సంచలన విజయం

మొత్తం 15 రౌండ్లలో వినేశ్ ఫోగట్ 4వేలకు పైగా ఓట్ల ఆధిక్యంలో గెలుపొందారు. ఈ విజయంతో మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ ఎమ్మెల్యే అయ్యారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఆధిక్యం కనబర్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఫోగట్.. ఈవీఎం ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్‌లో ముందంజలో దూసుకు పోయారు. ఆ తరువాత రౌండ్లలో స్వల్పంగా వెనకపడ్డారు. మొదటి ఏడు రౌండ్లు పూర్తయ్యేసరికి కొంచెం వెనుకపడిన ఫోగట్.. 8వ రౌండ్ నుంచి ఆధిక్యాన్ని కనబర్చారు. 8,9,10, 11, 12 రౌండ్లలో ఆధిక్యం రావడంతో 12 రౌండ్లు ముగిసే సమయానికి 4వేలకు పైగా ఓట్ల ఆధిక్యాన్ని ఫోగట్ సాధించారు. ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే హర్యానాలో బీజేపీకి మెజార్టీ మార్క్‌కు దగ్గరగా ఉంది. ఇప్పటివరకు ఎన్నికల సంఘం అధికారికంగా వెల్లడించిన ఫలితాల ప్రకారం బీజేపీ 49 స్థానాలో, కాంగ్రెస్ 35 స్థానాల్లో, ఐఎన్ఎల్‌డీ ఒకటి, బీఎస్పీ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఇతరులు నాలుగు స్థానాల్లో ఆధిక్యాన్ని కనబరుస్తున్నారు. ఇదే ట్రెండ్ కొనసాగితే హర్యానాలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. హర్యానాలో ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటినుంచి బీజేపీపై ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారనే ప్రచారం జరిగింది. రైతు ఉద్యమాలు కమలం పార్టీని దెబ్బతీస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడ్డారు. పారిస్ ఒలింపిక్స్ తర్వాత వినేశ్ ఫోగట్ పేరు దేశవ్యాప్తంగా మారుమోగింది. బరువు ఎక్కువుగా ఉన్నారనే కారణంగా ఆమె ÷నైల్స్‌లో పాల్గొనలేకపోయారు. దీంతో పతకం లేకుండానే ఒలింపిక్స్ నుంచి వెనుదిరగాల్సి వచ్చింది. ఒలింపిక్స్ తర్వాత ఆమె పేరు ఎక్కువ ప్రచారంలోకి వచ్చింది. అంతకుముందు రెజ్లర్ల ఉద్యమంలో ఫోగట్ కీలకపాత్ర పోషించారు. కొన్నేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆమె విమర్శలు చేస్తూ వస్తున్నారు. రైతు చట్టాల విషయంలోనూ, రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఘటనలోనూ కేందప్రభుత్వ వైఖరిని ఆమె తప్పుపడుతూ వచ్చారు. హర్యానా ఎన్నికల వేళ ఫోగట్ కాంగ్రెస్‌లో చేరాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరో రెజ్లర్ భజరంగ్ పునియాతో కలిసి ఫోగట్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అప్పటినుంచి ఆమెను బీజేపీ సైతం టార్గెట్ చేసింది. జులానా నియోజకవర్గం నుంచి హస్తం పార్టీ తన అభ్యర్థిగా ఫోగట్‌ను ప్రకటించింది. హర్యానాలో కాంగ్రెస్ వేవ్ ఉందని, మరోవైపు ఫోగట్ హర్యానా బిడ్డ కావడంతో ఆమెపై సానుభూతి ఉందనే ప్రచారం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ వేవ్ కనిపించనప్పటికీ జులనాలో మాత్రం ఫోగట్ విజయం సాధించారు. తన ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి యోగేష్ కుమార్‌పై 4 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

## అట్టహాసంగా జాతీయ చలన చిత్ర అవార్డులు

రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము.. విజేతలకు అవార్డులని అందించారు. ఈ వేడుకకు



దాదాపు అన్ని సినీ ఇండస్ట్రీకి చెందిన నటీనటులు, ప్రముఖులు హాజరయ్యారు. తెలుగు నుంచి 'కార్తికేయ 2'కి ఉత్తమ ప్రాంతీయ చిత్ర కేటగిరీలో పురస్కారం దక్కింది. దర్శకుడు చందు మొండేటి దీన్ని అందుకున్నారు. 'తిరు' చిత్రానికి ఉత్తమ నటిగా నిత్యా మీనన్, 'కాంతార' మూవీకి గానూ ఉత్తమ నటుడిగా రిషబ్ శెట్టి అవార్డులు అందుకున్నారు. బాలీవుడ్ దిగ్గజ నటుడు మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్ ప్రదానం చేశారు. టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కి అవార్డ్ ఇవ్వాలి. కానీ లైంగిక ఆరోపణల కేసు కారణంగా దీన్ని రద్దు చేశారు. 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలు అట్టహాసంగా సాగింది. ఇందులోభాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో చలన చిత్ర పరిశ్రమలో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగులో స్టార్ హీరో నిఖిల్ హీరోగా నటించిన కార్తికేయ 2 చిత్రానికి బెస్ట్ తెలుగు ఫిల్మ్ విభాగంలో జాతీయ అవార్డు దక్కింది. కాగా ఈ చిత్రానికి టాలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ చందు మొండేటి దర్శకత్వం వహించగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించింది. మిస్టరీ, యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. ఇక కన్నడలో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రానికి కూడా రెండు అవార్డులు లభించాయి. ఇందులో ఉత్తమ నటుడి విభాగంలో రిషబ్ శెట్టి, బెస్ట్ పాపులర్ సినిమా విభాగంలో కాంతార చిత్రానికి నేషనల్ అవార్డులు లభించాయి. ఈ చిత్రం పాన్ ఇండియా భాషలలో విడుదల చెయ్యగా పెద్ద హిట్ అయ్యింది. ఈ క్రమంలో దాదాపుగా రూ.450 కోట్లు(గ్రాస్) వసూళ్లు సాధించింది. రిషబ్ శెట్టి మాట్లాడుతూ కాంతారా చిత్రానికి రెండు అవార్డులు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే రీజినల్ చిత్రాలని అవార్డులతో ప్రోత్సహిస్తే ఎంతోమంది దర్శకనిర్మాతలు సినిమాలు చెయ్యడానికి ముందుకు వస్తారని అన్నారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మలేదు

### హర్యానాలో అందుకే తిరస్కరించారు

### ఎక్స్ వేదికగా కెటిఆర్, హరీష్ స్పందన

హైదరాబాద్ : కాంగ్రెస్ అమలుకాని వాగ్దానాలను ప్రజలు గమనించారని అందుకే హర్యానాలో ఓడించారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు అన్నారు. హరియాణా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని అంశాలు స్పష్టంగా తెలిశాయన్నారు. 2029లో భాజపా, కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్‌కు దూరంగా ఉంటాయని.. తదుపరి కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్దం, అంతకంటే ఎక్కువ కాలమే ఈ పరిస్థితి కొనసాగొచ్చు అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. గ్యారంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది. కాంగ్రెస్ గ్యారంటీలు అబద్ధమని హరియాణా ప్రజలు విశ్వసించారని కేటీఆర్ పేర్కొన్నారు. హర్యానా ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ గ్యారెంటీల గారడీని హర్యానా ప్రజలు విశ్వసించలేదని ఫలితాలు తేల్చి చెబుతున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేసిన మోసాన్ని హర్యానా ప్రజలు నిశితంగా గమనించారు. ఆ ప్రభావం ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనబడిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఫలితాలు చూసిన తర్వాత అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రతీకార రాజకీయాలు, దృష్టి మళ్లింపు రాజకీయాలు మానుకొని, ఆరు గ్యారెంటీలను, 420 హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కశ్మీర్‌లో బీజేపీని విశ్వసించలేదు.. హర్యానాలో కాంగ్రెస్‌ను విశ్వసించలేదు. రెండు జాతీయ పార్టీల పట్ల ప్రజల్లో విముఖత ఉన్నదనేది సుస్పష్టం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం

దేశ వ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కూడా రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక నిబంధనలు తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యునిసెఫ్ సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిస్తున్నామని చెప్పారు. వచ్చే నెలలో రోడ్డు సేఫ్టీ మంత్ ఉందని.. సిగ్నల్, జీబ్రా క్రాసింగ్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి నియమ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు 8 వేల లైసెన్స్2లు రద్దు చేయబడ్డాయన్నారు. 'ప్రాణంపోతుంది.. ప్రాణం నుంచి రక్షించుకోవడానికి సుప్రీం కోర్టు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉండదు. వాహనాలు కొనుక్కున్నా... వారి పేరు మీద నమోదు చేసుకునే అవకాశం ఉండదు. ప్రాణ నష్టాన్ని అవేర్నెస్ క్రియేట్ చేయడం చిన్న పిల్లల స్థాయి నుంచి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. ర్యాష్ డ్రైవింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ వాహనాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్తగా 113 మంది వెహికిల్ ఇన్స్పెక్టర్లు నియామకాలు పూర్తి చేసుకొని విధుల్లోకి రాబోతున్నారు.. వారిని మరింతగా ఉపయోగించుకుంటాం. ఆర్టీసీలో ఎంవీఐ రూల్స్ అమలు అవుతున్నాయి. ఎక్కడ ఇబ్బంది లేదు. జీహెచ్ఎంసీలో ఉన్న వాహనాలు అయినా ఏదైనా రూల్స్ పాటించాల్సిందే. ప్రభుత్వ వాహనాలకు కూడా నిబంధనలు వర్తిస్తాయి.. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన రవాణా శాఖ అంశాలు ఇరు రాష్ట్రాల అధికారులు చర్చిస్తారు. టీఎస్ నుంచి టీజీకి మారినప్పుడు.. టీఎస్ వాహనాలు మళ్లీ టీజీగా మారుతాయని చెప్పలేదు. కొత్త వాహనాలు టీజీగా వస్తున్నాయి. నిబంధనలు ఉల్లఘించి వాహనాలు లైసెన్స్ రద్దు అయితే వాళ్ళు వాహనాలు కొనడానికి ఉండదు.. వాహనాలు నడపడానికి ఉండదు. మా డిపార్ట్‌మెంట్ నుంచే కాకుండా యూనిసెఫ్ వారితో కూడా అవగాహన కల్పిస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పట్టం కట్టిన కాశ్మీర్

ఎన్సీ భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ అంచనాలకు అనుగుణంగా ఫలితాలను రాబట్టలేకపోయింది. కేవలం 6 నియోజకవర్గాల్లో గెలిచింది. బీజేపీ 29 సీట్లు గెలుచుకుని జమ్మూకశ్మీర్‌లో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో బీజేపి ఇన్ని సీట్లు గెలుచుకోవడం కూడా రికార్డే. 2014లో 28 సీట్లు గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీకి ఈసారి గట్టి దెబ్బ పడింది. కేవలం 3 సీట్లకే పరిమితమైంది. కుప్వారా, ట్రాల్, పుల్వామాలో పీడీపీ గెలిచింది. దోడా అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆమ్ ఆద్మీ పార్టీ' గెలిచి జమ్మూకశ్మీర్‌లో ఖాతా తెరిచింది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందారు. జమ్మూకశ్మీర్‌లో ఓట్ షేర్ పరంగా బీజేపీ అతిపెద్ద పార్టీగా నిలిచినట్టు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ ప్రకటించింది. 25.64 ఓటింగ్ శాతాన్ని బీజేపీ దక్కించుకోగా, జేకేఎన్సీ 23.43 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ 11.97 ఓటింగ్ షేర్ దక్కించుకోగా, జేకేపీడీపీకి 8.87 శాతం ఓటింగ్ షేర్ వచ్చింది. బారాముల్లా, గుల్‌మార్గ్, సోనావరి, కర్నాహ్, ట్రెహగావ్, లోలబ్, సోపోర్, ఉరి, బనిహాల్, గందెర్బల్, బుద్గాం, నౌషెరా, మెంథార్, పహల్గావ్, రాంబాన్, లాల్ చౌక్, హబ్బకదల్, హజ్రత్బల్, అనంత్ నాగ్ వెస్ట్, శ్రీగువ్వారా-బిజ్‌బెహర తదితర సీట్లు జేకేఎన్సీ గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ బండిపొర, సెంట్రల్ షా÷-టలెంగ్, దూరు, అనంతనాగ్, రాజౌరి, వాగూర-క్రీరి సీట్లలో గెలుపొందింది. బీజేపీ గెలిచిన సీట్లపై రియాసి, ఉదంపూర్ ఈస్ట్, ఉదంపూర్ వెస్ట్, చెనాని, బసోహ్లి, సాంబ, జమ్మూ ఈస్ట్ , జమ్మూవెస్ట్, నగ్రోట, కిష్త్వార్, జమ్మూ నార్త్, అక్నూర్, జస్రోటా, దోడా వెస్ట్, శ్రీ మాతా వైష్ణో దేవి తదితర నియోజకవర్గాలు ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి తమకు సీట్లు వచ్చినట్టు ఫలితాల అనంతరం ఒమర్ అబ్దుల్లా ప్రకటించుకోగా, ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఎన్సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు తమ కూటమి నిరంతర పోరాటం సాగిస్తుందని చెప్పారు.

## 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విధ్యుత్ దీపాలతో అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నె÷-లకెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు,హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో వివక్ష

ఇవ్వడం లేదు. దీని వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 19 వేల కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విడుదల చేయడం జరిగింది. ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెబుతుందని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామని అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

హైదరాబాద్ : డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలలో సి.ఎస్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్ ఉద్యోగస్తులతో కలసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను సచివాలయ ప్రాంగంణంలో నిర్వహించడం పట్ల సి.ఎస్ ఆనందం వ్యక్త పరిచారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు.

## హ్యాట్రిక్ విజయం సాధించిన బిజెపి

కాగా, ఎన్నికల కౌంటింగ్ మొదట్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా బీజేపీ వెనుకంజలో ఉండగా.. కాంగ్రెస్ భారీ ఆధిక్యం సాధించింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ అంచనాల మేరకు కాంగ్రెస్ పార్టీ హర్యానాలో విజయం సాధించడం ఖాయమని అంతా ఫిక్స్ అయారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం వద్ద హస్తం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, సీట్లు పంపుకుంటూ ఏకంగా సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంతో సేపు నిలువలేదు. మూడు, నాలుగు రౌండ్ల కౌంటింగ్ నుండి బీజేపీ తన సత్తా చాటింది. వరుస రౌండ్లలో ఆధిక్యం సాధిస్తూ జెడ్ దూసుకొచ్చింది. అప్పటి వరకు మొదటి స్థానంలో కొనసాగిన కాంగ్రెస్ బీజేపీ దెబ్బకు రెండో స్థానానికి పరిమితం అయ్యింది. అక్కడ నుండి ఇక కాంగ్రెస్ పార్టీ బీజేపీని బీట్ చేయలేక సెకండ్ ప్లేస్?లోనే నిలిచిపోయింది. 37 స్థానాలకే పరిమితమై మరోసారి అధికారానికి కాంగ్రెస్ దూరమైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్‌కు (46 స్థానాలు) 9 సీట్ల దూరంలో ఆగిపోయిన కాంగ్రెస్.. హర్యానాలో మరోసారి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలోకి దిగిన ఆప్ ఘోర పరాజయం పాలైంది. పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఓటమి పాలై.. కనీసం ఖాతా కూడా తెరవలేదు. లోక్ సభ ఎన్నికల తర్వాత దేశంలో రెండు రాష్ట్రాల్లో జమ్మూ కాశ్మీర్, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల్లో జరగగా.. హర్యానాలో అధికారం నిలబెట్టుకున్న బీజేపీ.. జమ్మూ కాశ్మీర్ లోనూ గతానికంటే మెరుగైన ఫలితాలు రాబట్టింది.

## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదోడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యమన్నారు.వరదల్లో కనివీని ఎరుగని రీతిలో ఇక్కడి ప్రజలు నష్టపోయారు. మత్స్యకారులకు తీవ్ర నష్టం మిగిల్చింది. ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుంది. చేపల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా చేస్తుంది. ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో చేపపిల్లల పంపిణీ చేస్తుంది. మృత్యకారులను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదు. రాజకీయ, ఆర్థికంగా ఈ సామాజికవర్గం అభివృద్ధి కావాలని సీఎం రేవంత్ ?ఆలోచనలు చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తున్నం. మీ ఎమ్మెల్యేగా మీకు అండగా ఉంటా.. అందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తా' అని పొంగులేటి అన్నారు.

## ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

### సిఎం చేతుల మీదుగా నేడు పట్టాల పంపిణీ

హైదరాబాద్ .: ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగనుంది. డిఎస్సీ అర్థ పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా.. ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడించింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.

## మెహబూబా ముఫ్తీ కూతురు ఓటమి

శ్రీనగర్ : గుఫ్వారా బిజ్‌బెహరా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఓటమి పాలయ్యారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అభ్యర్థి బషీర్ అహ్మద్ చేతిలో ఓడిపోయారు. ఓటమిని ఆమె అంగీకరించారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన గెలుపు కోసం కష్టపడిన పీడీపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జూలపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి.. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



పెద్దపల్లి , అక్టోబర్-08: ( ది క్రైమ్ న్యూస్ ) పెద్దపల్లి మండలంలోని పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,ప్రజావాణి, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులు, ప్రజా పాలన కింద హైదరాబాద్ నుంచి వచ్చే దరఖాస్తులు ప్రాధాన్యత కల్పిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నియోజకవర్గ అభివృద్ధిలో స్థానిక ఎమ్మెల్యే విఫలం

**- ఇంటిగ్రేటెడ్ గురుకులం దక్కకపోవడం బాధాకరం - ఎన్నికలకు ముందు నూరిన కత్తులేమయ్యాయి - బిజెపి నేత గొట్టిముక్కల సురేష్ రెడ్డి ధ్వజం**

పెద్దపల్లి, అక్టోబర్ 08 (ది క్రైమ్ న్యూస్):పెద్దపల్లి ఎమ్మెల్యే తీరుతో నియోజకవర్గానికి రావాల్సిన పథకాలు అందడం లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల సురేష్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు కలిగిన గురుకులాల ఏర్పాటులో భాగంగా 19 నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల న్ ఇర్మాణాలకు శంకుస్థాపన ఈనెల 11న చేయనుందని తెలిపిన ఆయన, ఆ జాబితాలో పెద్దపల్లి నియోజకవర్గం పేరు లేకపోవడం స్థానిక ఎమ్మెల్యే వైఫల్యమేనని దుయ్యబట్టారు. పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లోకి గురుకులాలను రాకుండా అడ్డుకున్న గత ఎమ్మెల్యేను అనుసరిస్తున్నాడని, ఎన్నికలకు ముందు నూరిన కత్తుల పదును తగ్గిందా అని సురేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. నిధులు తేవడంలో ఎమ్మెల్యే వెనకంజ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అత్యంత సన్నిహితుడిగా పేర్కొన్న ఎమ్మెల్యే విజయరమణారావు, నియోజకవర్గ అభివృద్ధి కోసం తగినన్ని నిధులు తీసుకురావడంలో మాత్రం ఘోరంగా విఫలం అయ్యాడని సురేష్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు ఒకమాట, ఎన్నికల తరవాత మరోమాట మాట్లాడటం ఎమ్మెల్యేకే చెల్లిందన్నారు. తనకు వ్యక్తిగత విమర్శలు చేయాల్సిన అవసరంలేదని, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సుకోసం ఎవరినైనా నిలదీస్తానని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు. 25 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల పెద్దపల్లి నియోజకవర్గానికి మంజూరయినట్లయితే గనక ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు ఎంతో ఉపలబ్ధంగా ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు.



# తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం అవుతుంది

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్ 08 ( ది క్రైమ్ న్యూస్) తెలంగాణలో గతంతో పోల్చితే ఇప్పుడు బీజేపీ ఓట్ల శాతం మరింత పెరుగుతుందని పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలంగాణ ప్రస్తావన తెచ్చినపుడు. తాము తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని చెప్పారు.బీజేపీ అంటే అగ్రవర్ణాల పార్టీ అనేలా పరిస్థితిని సృష్టించారు. కానీ నిజం ఏమిటంటే బిజెపిలోనే అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ గరిష్ట సంఖ్యలో ఓబీసీలు ఉన్నారు. అప్పుడు బీజేపీ అర్బన్ పార్టీ అనే మరో కథనాన్ని సృష్టించారు.

ప్రస్తుతం మా పార్టీ గ్రామాల్లో బలంగా వుందని... గ్రామీణ ప్రజలే ఎక్కువగా పార్టీవెంట వున్నారు. దీంతో ఈసారి బీజేపీ చాలా సంప్రదాయ పార్టీగా ముద్రపడింది. ప్రపంచవ్యా ప్తంగా డిజిటల్ ఉద్యమానికి ఎవరైనా నాయకత్వం వహిస్తున్నా రంటే అది బీజేపీ పాలక ప్రభుత్వమే. కాబట్టి బిజెపిని అడ్డుకునేందుకు ప్రచారం జరుగుతున్న కథనాలన్నీ అపోహలు మాత్రమే. తెలంగాణలో బిజెపిని మరింత బలోపేతం చేసే దిశగా సాగుతున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం, పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బూత్ నంబర్ 54 లో ఇంటింటికీ తిరిగి ప్రజలను బిజెపిలో చేరేందుకు భారత్ కల సాకారం కావాలంటే బిజెపిని మరింత బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# సింగరేణి కంపెనీ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్): స్థానిక సీ.ఈ.ఆర్ క్లబ్ లో మంగళవారం నుండి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం రెండవ డివిజన్ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీలను డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై, ఒలంపిక్ జెండాను ఎగురవేసి, సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని, షటిల్ బ్యాట్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడలను ఆడి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెరుగుతుందని తద్వారా, చేసే పనిలో నైపుణ్యత అలవడు తుందన్నారు. జక గెలుపోటములు తో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో పోటీలు నిర్వహించుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జి.రవీందర్, అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) %c% ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డీజీఎం (ఐఇ) మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, ఎస్ఇ (పర్చేజ్) పందరీనాథన్, డివైపిఎం %c% స్పోర్ట్స్ ఆనరబుల్ సెక్రెటరీ వేణు గోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, అశోక్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



డయల్ యువర్ ప్రోగ్రాంను

# ప్రయాణికులు సద్వినియోగం చేసుకోండి

**ప్రయాణికులకు మరింత చేరువగా ఆర్టీసీ సేవలు - డిఎం శ్రావణ్ కుమార్**



పెద్దపల్లి, అక్టోబర్ 08 ( ది క్రైమ్ న్యూస్ ) ప్రజల నుంచి వచ్చే డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని ,ప్రయాణికుల నుండి సలహాలు, సూచనల కోసం డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు చేపట్టనున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్, శ్రావణ్ కుమార్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు, సూచనలు, ఇంకా ఏ ఇతర అంశాలైన కూడా తెలియ జేయవచ్చునని, డిఎం శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులు,ఈ సదవకాశాన్ని వినియోగించు కోవడం కోసం 7382825923 ఫోన్ నెంబర్ను సంప్రదించాలని డిఎం తెలిపారు.

## ఏఐఎఫ్ బీ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా బోంకూరి సురేందర్ సన్నీ



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా పెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి సురేందర్ సన్నీని నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా, రానున్న రోజుల్లో ఉమ్మడి జిల్లాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా పని చేయాలని సన్నీకి సూచించారు. తన నియామకానికి సహకరించిన సురేందర్ రెడ్డికి సన్నీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల్లో ఏ ఐ ఎఫ్ బీ పార్టీ అభ్యర్థుల విజయం సాధించేలా పని చేస్తానని సన్నీ తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న అదనపు కలెక్టరు – ఆశీర్వదించిన వేదపండితులు



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : బ్రాహ్మణ సంక్షేమ సంఘ భవనంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టరు శ్యాంప్రసాద్ పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్యతో కలిసి మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ, ఆరవరోజు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాతను దర్శించుకోవడం అనిర్వచనీయమైన అనుభూతిని, ధార్మికతను కలిగించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్, ఆర్డీఓను వేదపండితులు సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గిరిప్రగడ కిషన్ రావు, నాయకులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎర్రబాటి రమాకాంత్, మాచిరాజు లక్ష్మణమూర్తిరావు, పురం సురేష్ చంద్రరావు, గూడెపు పురుషోత్తంరావు, నేదునూరి ప్రభాకర్ రావు, కలవకోట శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్రంలో భవిష్యత్తు అంతా బిజెపిదే

**సభ్యత్వ నమోదులో యువతదే పైచేయి - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : తెలంగాణా రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం దిశగా అడుగులు వేస్తోందని, రాబోయే ఎన్నికల్లో సత్తా చాటేలా కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. బిజెపి నూతన సభ్యత్వ నమోదులో భాగంగా పెద్దపల్లి మునిసిపల్ పరిధిలోని 54వ బూతులో ఇంటింటికి వెళ్ళి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయిలో బిజెపిని బలోపేతం చేయడం కొరకు కృషి చేస్తామని ప్రకటించారు. ప్రతీ బూతులో రెండు వందలకు తగ్గకుండా సభ్యత్వాలు చేస్తున్నట్లు పేర్కొన్న ఆయన, ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. అటు హర్యానా, జమ్ము కాశ్మీరులో బిజెపి అత్యధిక స్థానాలను గెలుచుకోవడం దేశ ప్రజల్లో బిజెపి పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేసిందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోసంపల్లి శ్రీధర్, బొడ్డుపల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు మారేడుపాక మహిళల కృతజ్ఞతలు



యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్): బతుకమ్మ ఆడుకోవడానికి అనుగుణంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ న్యూ మారేడుపాక గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మట్టి పోయించారని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధి మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి అణువుగా స్థలం లేకపోవడం వల్ల పడుతున్న అవస్థలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సింగరేణి రెండవ డివిజన్ యాజమాన్యంతో మాట్లాడి మహిళలు ఎంపిక చేసిన స్థలంలో మట్టి పోయించి, చదును చేయించారని పేర్కొన్నారు. ఇందుకుగాను డివిజన్ మహిళల పక్షాన, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, నాయకులు జి. రాజేష్, డి. చక్రపాణి, అవినాష్, సారయ్య, కుమార్ లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ఆ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## కిన్నెరసాని పర్యాటకులకు

# ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ది క్రైమ్ న్యూస్:**కిన్నెరసాని ప్రాజెక్ట్ పర్యాటనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కిన్నెరసాని ప్రాజెక్ట్ పార్క్ అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు పార్క్ నందు చేయవలసిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో భాగంగా ఆయన పార్క్ నందు పిల్లలు ఆడుకోవడానికి జారుడు బండ, వెదురుతో నీడ సౌకర్యం, పర్సనల్ బోటింగ్, మరుగుదొడ్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, పర్యాటకులు భోజనాలు చేయడానికి వీలుగా కోతులు ఇబ్బంది లేకుండా షెడ్లు చుట్టూ మెస్ ఏర్పాటు చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా క్యాంటీన్ ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో తినుబండారాలు, టిఫిన్లు మరియు భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాజెక్టు పర్యటనకు వచ్చే పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరేలా వెలగా మారేడు కరక్కాయ అల్లనేరేడు బంక నక్కేరు తాండ్ర వంటి మొక్కలను వరుస క్రమంలో నాటించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పెరుకులేషన్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు కావలసిన ప్రతిపాదనలు వారం రోజుల్లో పంపించాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి వివేక్ , ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ నారాయణ, ఏ ఈ సురేష్, బీట్ ఆఫీసర్ రాములు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- రామగుండంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి, అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నగరంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పెండింగ్ లో ఉన్న చివరి పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రామగుండంలోని 3వ డివిజన్ జంగాలపల్లి లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండం నగరంలో మొత్తం 670 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేపట్టగా, 570 ఇళ్ళు పూర్తి చేసి పెయింటింగ్ జరుగుతుందని, 56 ఇండ్లు ప్లాస్టింగ్ దశలో ఉన్నాయని, 34 ఇండ్లలో ఇటుకల నిర్మాణం జరుగుతుందని అధికారులు వివరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం సంబంధించి పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని, పనుల వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని అన్నారు. అనంతరం రామగుండంలోని మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద మంజూరు చేసిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్దరణ కింద మంజూరు చేసిన పనులను వివిధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రామగుండం మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గోన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి కంటి పరీక్షలు...

**జమ్మికుంట అక్టోబర్ 8 (ది క్రైమ్ న్యూస్)** : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమములో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక కంటి పరీక్షల శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల వైద్యాధికారిణి డాక్టర్ చందన ఆధ్వర్యంలో జమ్మికుంట ఏరియా హాస్పిటల్ లో నిర్వహించడం జరిగినది. ఇట్టి కంటి పరీక్షల వైద్య శిబిరమునకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథి గా హాజరైనారు. ఈ క్యాంప్ ను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని, ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేహించుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ ప్రత్యేక కంటి పరీక్షల క్యాంప్ లో 34 మంది కార్మికులకు పరీక్షలు చేయడం జరిగినది. ఇందులో కంటి లోపల ఉన్న కంటి సమస్యలను గుర్తించి క్యాట రాక్ట్ మరియు కంటి పొరల సమస్యలు ఉన్న 5 గురికి కంటి ఆపరేషన్ కొరకు రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, 26 వ వార్డ్ కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్, జమ్మికుంట ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ చందన, పారామెడికల్ ఒప్తాల్మిక్ ఆఫీసర్ జలెందర్, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ మహేష్, నరేందర్, ఏఎన్ఎం రాధ, ఆశాకార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పైడిపల్లి చంద్రమోహన్

**జమ్మికుంట అక్టోబర్ 8 (ది క్రైమ్ న్యూస్)** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పైడిపల్లి చంద్రమోహన్, పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఓదెల మండలం గుంపుల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పైడిపల్లి చంద్రమోహన్,ను పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ నెల 7, 8 వ తేదీల్లో హైదరాబాద్ లో జరిగిన సంఘమ్ 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో చంద్ర మోహన్, నియామకం అయ్యారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్రు సురేష్, గండు కృష్ణమూర్తి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్ష పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్ టి యు, పక్షాన పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చంద్రమోహన్ విలేకరుల సమక్షంలో తెలిపారు.



## పత్తిపాకలో దుర్గ దేవి పూజలు

### ప్రభుత్వ విప్ అడ్లూరికి ప్రత్యేక ఆహ్వానం

**ధర్మారం అక్టోబర్ 8 (ది క్రైమ్ న్యూస్):** దుర్గ దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన దుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్టు వాట్సాప్ వేదికగా తెలుపుతున్నారు గ్రామానికి చెందిన దుర్గ సేవా సమితి యువకులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికలో ఎమ్మెల్యే గా గెలవాలని 2023 సంవత్సరంలో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందని కావున అమ్మవారి కృపతో ప్రజల ఆశీర్వాదంతో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలిసినందుకు తమ మొక్కును తీర్చేందుకు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అమ్మవారికి ముక్కులు చెల్లించుకోవాల్సిందిగా వాట్సాప్ వేదికగా దుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు కోరారు. దేవి నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి దీవెనలు అందుకోవాలని తమ కోరికను నెరవేర్చాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.



## ఎమ్మెల్యే సహకారం తో స్మశాన వాటిక వద్ద బోర్ వెల్

### ప్రారంభించిన ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,



**పెద్దపల్లి, అక్టోబర్ 08 (ది క్రైమ్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని ఓదెల.హరిపురం రోడ్ లోని స్మశాన వాటిక వద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఏర్పాటు చేస్తున్న బోర్ వెల్ ను స్థానిక ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి కి మరో పేరు మన ఎమ్మెల్యే అని కొనియాడారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నదని ప్రజల వద్దకే ప్రజాపాలన తీసుకచ్చామన్నారు. గ్రామం లో అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నని గతం లో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేదాన్నారు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గ్రామాలఅభివృద్ధి చెందుతున్నాయని ప్రణాళిక బద్ధంగా గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే తొడ్పడుతున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపతి సదానందం. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. మాజీ ఎంపిటిసి లు చిన్న స్వామి శంకర్ కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య. చింతం స్వామి.నాగపురి రవి. శ్రీనివాస్ గౌడ్. చీకట్ల మొండయ్య,వంగ రాజమల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాతను కొలిచిన వారికి సఖల శుభాలు కలుగును : బండి రమేష్



**కూకట్ పల్లి అక్టోబర్ 08 (ది క్రైమ్ న్యూస్):** దసరా శరనవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్‌పల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్ ఆధ్వర్యంలో కైతలాపూర్ లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దుర్గామాత మంటపంలో సోమవారం రాత్రి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాతను కొలిచిన వారికి సఖల శుభాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. అనంతరం భక్తులకు మంటప నిర్వాహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆరోగ్య కిట్ల పంపిణీ...



**జమ్మికుంట అక్టోబర్ 8 (ది క్రైమ్ న్యూస్)** జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రభుత్వం అందిస్తున్న మాతా శిశు ఆరోగ్య కిట్లను మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు పంపిణీ చేశారు.అనంతరం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్ దిడ్డి రాము,మేనేజర్ రాజిరెడ్డి,అప్తమాజిస్ట్ జలెందర్, సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి,సూపర్వైజర్ మోహన్ రెడ్డి,మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### బిజెపిని దళితులు గుండెల్లో

## దాచుకునే రోజులు వచ్చాయి

మాదిగ రిజర్వేషన్లపై బిజెపి విధాన సుస్పష్టం- మందక్రిష్ణను కలిసిన బిజెపి నేత సదానందం..



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** మాదిగ రిజర్వేషన్లకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని, ఆ దిశగా దేశ ప్రధాని నరేంద్రమోదీ బలమైన అడుగులు వేస్తున్నారని బిజెపి దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. మంగళవారం వరంగల్లో మందక్రిష్ణను కలిసి పలు విషయాలపై చర్చించారు. అనంతరం సదానందం మాట్లాడుతూ, నరేంద్రమోదీ హయాములోనే దళితులకు సముచిత గౌరవం దక్కిందన్నారు. దేశాన్ని 65యేళ్ళు పాలించిన కాంగెస్ పార్టీ దళితులకు తీవ్ర ద్రోహం చేసిందని, రిజర్వేషన్ల పేరు చెప్పి కాలాయాపన చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన కాంగెస్ పార్టీ ఆజాతి ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దళితుల్లో మార్పు మొదలైందని, బిజెపిని దళితులు గుండెల్లో దాచుకునే రోజులు వచ్చాయని తెలిపారు.

# డీ.జెలకు అనుమతి తప్పనిసరి: ఏ.సి.పి శ్రీనివాస రావు

**కూకట్ పల్లి అక్టోబర్ 08 (ది క్రైమ్ న్యూస్):** దసరా నవరాత్రులన సందర్భంగా ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా ఏర్పాటుచేసే డీ.జె కార్యక్రమాల నిర్వహణకు అనుమతి తప్పనిసరని కూకట్ పల్లి ఏ.సి.పి శ్రీనివాస రావు వెల్లడించారు. మంగళవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో డీ.జె షాపు యజమానులు, మంటప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఏ.సి.పి శ్రీనివాస రావు మాట్లాడుతూ దసరా నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడంతో పాటు విగ్రహాల నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు డీ.జె ల వాడకం పై ప్రస్తుత మార్గదర్శకాలను అనుసరించాలని, ప్రాంతాల వారీగా నిర్దేశించిన డెసిబుల్స్‌లో లో మాత్రమే ప్లే చేయడానికి ముందస్తు అనుమతి పొందాలని వారికి సూచించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ కు చెందిన ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశానికి దాదాపు 30 మంది సభ్యులు హాజరయ్యారు.



# జి.ఎం. కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని మంగళవారంనాడు రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల జి.ఎం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమంలో వివిధ విభాగాల మహిళా అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పూలను దేవతలుగా పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే ఈ పండుగ గొప్పతనాన్ని రాబోయే తరాలకు కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఆర్.జి-త్రీ ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు బతుకమ్మ ఆట-పాటలో పాల్గొని మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల పదవ తేదీన సాయంత్రం 06:00 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవల సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం జి.రఘు పతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి పాల్గొన్నారు.



# శిక్షణ పొందిన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వుల అందజేత

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి. లో 48 రోజుల శిక్షణ పూర్తయిన నలుగురు డిపెండెంట్లకు మంగళవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహిస్తూ మీకు ఈ ఉద్యోగం చేయడానికి అవకాశం కల్పించిన మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. విధులకు క్రమం తప్పకుండా హాజరవుతూ, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి మున్ముందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకుడు ఎం.రామచంద్ర రెడ్డి, ఎస్వోటుజిఎం బి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం గుర్రం శ్రీహరి, జూనియర్ అసిస్టెంట్ క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ ఎంఈ కొత్త విధానంలో

# మహిళలు, దళితులకు ప్రాధాన్యత

## ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మధ్య, చిన్న తరహా, సూక్ష్మ పరిశ్రమల (ఎంఎస్ ఎంఈ) విధానంలో మహిళలు, వెనకబడిన తరగతుల వారు, దళిత పారిశ్రామిక వేత్తలకు నిర్దేశించిన ప్రయోజనాలు అందేలా చూడాలని లిఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారులి. మంగళవారం నాడు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన రాష్ట్ర స్థాయి జిల్లా పరిశ్రమల కేంద్రాల జనరల్ మేనేజర్ల సమావేశంలో ప్రసంగించి కొత్త పాలసీ అమలుకు సంబంధించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసిన ఎంఎస్ ఎంఈ కొత్త విధానం హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. ఇందులో ఎంఎస్ ఎంఈ పథకాల వివరాలు, ప్రభుత్వ రాయితీలు, రుణాలు పొందేందుకు ఉండాల్సిన అర్హతలు, దరఖాస్తు చేసే విధానంతో సహా అన్ని వివరాలు ఉన్నాయని శ్రీధర్ బాబు వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటులో వృద్ధి సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ఎంఎస్ ఎంఈ ల అధికారులు సమన్వయంతో పనిచేయలని ఆదేశించారు. బిసీలు ప్రధాన లబ్దిదారులుగా ఉన్న పిఎం విశ్వకర్మ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. మరో పదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు పరిశ్రమల శాఖదే కీలక బాధ్యత అని ఆయన చెప్పారు. రాష్ట్రంలో క్లష్టర్ల అభివృద్ధి కోసం, కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవడంపై పరిశ్రమల శాఖ అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. జైకా మద్ధతుతో చేపడుతున్న ఎంఎస్ ఎంఈ పథకాలు గరిష్ట స్థాయిలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని శ్రీధర్ బాబు కోరారు. ఎంఎస్ ఎంఈ కోసం అందుబాటులో పలు స్కీములు, మార్కెటింగ్ పద్ధతులు, శిక్షణకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర, రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ప్రెజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర పరిశ్రమల శాక కమిషన్ డా. మల్సూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన, సమీక్షా సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎస్. స్వామినాథన్, రామానంద శుక్లా, గౌరి మోన్వాని, ఆర్. శ్రీనివాస్, రవివర్మ, బావయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి మాజీ సర్పంచ్ కి మాతృ వియోగం

**దిశదినకర్మకు హాజరైన పెద్దపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్**



**పెద్దపల్లి, అక్టోబర్ 08 ( ది క్రైమ్ న్యూస్ )** స్థానిక వివరాలకు వేలితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని కనగర్తి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన మాజీ సర్పంచి ఆది మధుసూదన్ రావు తల్లి ఆది అమృతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా దిశదినకర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కందుల సదాశివ్ కందుల అశోక్ పటేల్ ఆది బాబురావు రాయుళ్ల మదినయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ సిడి ఆవిష్కరణ...

- మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..
- సాహితి ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించిన ఏసిపి శ్రీనివాస్ జి



**హుజురాబాద్ అక్టోబర్ 8 (ది క్రైమ్ న్యూస్) :** సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పాటల సీడీని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ చేతుల మీదుగా ఫౌండేషన్ కోఆర్డినేటర్లు కొండం శ్రీధర్ రెడ్డి, మహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి గాయకుడు రచయిత మేకల నవీన్ కుమార్ రాసి పాడిన " భరతమాత ముద్దుబిడ్డ లారా దేశాన్ని కాపాడే పౌరులారా " అనే పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాహితీ ఫౌండేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ఎసిపి శ్రీనివాస్ జి అభినందించారు. భవిష్యత్తులో సమాజ చైతన్యం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తమ వంతుగా సహకారం అందిస్తామని ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, నవీన్ పాల్గొన్నారు.

# ఆది వరహాస్వామి హుండీ ఆదాయం 7,29,879. రూపాయలు.



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆది వరహాస్వామి ఆలయ హుండీ ఆదాయం 7,29,879 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో కాంత రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంలో హుండీ లెక్కింపును జరిపారు. గత మూడు నెలలకు హుండీ లెక్కింపు నిర్వహించడం జరుగుతుంది. ఈ లెక్కింపులో తహసిల్దార్ వాసంతి, ఆలయ ప్రధానాచార్యులు కలకుంట్ల వరప్రసాద్ పరిశీలకులు శ్రీనివాస్ సిబ్బంది కల్వల సంతు మల్లేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పి.ఆర్.టి.యు అసోసియేట్ అధ్యక్షుడిగా నాంపెల్లి

రామగిరి(ది క్రైమ్ న్యూస్):- తెలంగాణ రాష్ట్ర పి.ఆర్.టి.యు యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడిగా నాంపెల్లి రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. 35 వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు హైదరాబాద్ లో జరుగగా ఆయనను ఎన్నుకున్నారు. ఈయన ములకపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి వేగోళపు సత్యనారాయణ లు రాజ్ కుమార్ ఎన్నిక పట్ల హర్షం వెలిబుచ్చారు.



## మండలి చీఫ్ విప్ బాధ్యతలు స్వీకరిస్తున్న పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు: శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి అక్టోబర్ 08 (ది క్రైమ్ న్యూస్):** శాసనమండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న పట్నం మహేందర్ రెడ్డి కి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి?శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిల్ హాల్ లో నేడు 11 గంటలకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేయాలని ఓ ప్రకటనలో ఆహ్వానం పలికారు.



# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా ప్రణాళికలు రూపొందించాలి

- గ్రామ అభివృద్ధి ప్రణాళికలను క్రమ మార్గం ప్రకారం అమలు చేయాలి

- గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి, అక్టోబర్ -08: (ది క్రైమ్ న్యూస్)** సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో గ్రామాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఈటిసి హసన్పర్తి ఆధ్వర్యంలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన పై శిక్షణ అందించడం జరిగిందని, దీనిని ఉపయోగించుకుంటూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా గ్రామాభివృద్ధి కృషి చేయాలన్నారు. ప్రస్తుతం గ్రామాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు చేయాల్సిన పనులు గుర్తించాలని, వివిధ శాఖల ద్వారా మన గ్రామానికి వచ్చే నిధులు అంచనా వేస్తూ గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని, గ్రామసభ నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించి ఆమోదింప చేసుకోవాలని, ఆమోదించిన గ్రామ అభివృద్ధి ప్రణాళికలను ఈ గ్రామ పంచాయతీ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ అభివృద్ధి ప్రణాళికలు క్రమంగా అమలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ అభివృద్ధి పురోగతిని ప్రతి నెల రివ్యూ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈ.టి.సి కళాశాల ప్రిన్సిపాల్ విజయా నాయక్, ఎంపీడీవోలు ,పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్నా పన్నూర్ మాజీ ఎంపిటీసీ చిందం మహేష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం లోని సెంటేనరి కాలనీ టౌన్ లో జోన్-వన్ గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గా మాతా ఆశీస్సులతో పన్నూర్ గ్రామ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం పన్నూర్ తాజా మాజీ ఎంపిటీసీ చిందం మహేష్ పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కావేటి మల్లేశ్వరి అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల బతుకమ్మ వేడుకలు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం ఎంపీడీవో జీ లలిత ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. వివిధ గ్రామాల మహిళ పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఐకెపి సిబ్బంది ఐకెపి సీసీలు రంగురంగుల పూలతో బతుకమ్మలను ముస్తాబు చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు అంగడి బజార్లో బతుకమ్మలను పెట్టి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో జి లలిత, సిడిపిఓ పుష్పలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, ఏపీఓ లావణ్య, సుప్రియ, సంధ్య, శైలజ శాంతి, అఖిల, సాయి శ్రీ, జంజర్ల అమల ,అమీనా భాను, ప్రవళిక, గుమ్మడి శారద, జయసుధ ,విజయలక్ష్మి, కృష్ణకుమారి, శివ నాగాంజలి, సుమలత ,సంధ్య, రబియా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతపై అవగాహన

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా లోని కమాన్ పూర్ మండల్, పెంచికల పేట, లక్ష్మీ గ్రామైక్య సంఘం వివో సమావేశం నందు, మహిళా సాధికారికతపై అవగాహన కల్పించారు. పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యకారమం లో జిల్లా మహిళా సాదికరిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్, చెంద్రు స్వప్న, ఫైనాన్స్ లిట్రసి సేరు సంధ్యారాణి మాట్లాడుతూ ఆడపిల్లల సంఖ్య రోజు రోజు కు తగ్గిపోతుందని, ఆడపిల్లల రేటును పెంచడం, శిశు మరణాల రేటును తగ్గించడమే బేటీ బచావో బేటీ పడవో ముఖ్య ఉద్దేశమని, ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు, మహిళలకు ఆడపిల్లలకు రక్షణ కొరకై, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సఖి కేంద్రం,చైల్డ్ హెల్ప్ లైన్, భరోసా, షీ టీం వంటి ఎన్నో భద్రత కేంద్రాలు, మరియు చట్టాలు, హెల్ప్ లైన్ నంబర్లు ఉన్నాయని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత, కేంద్ర రాష్ట్ర పథకాల గురించి వివరించారు.

మహిళల్లో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత, మెన్ స్ట్రాల్ కప్ వాడకం ఉపయోగాలు తెలిపారు. మెన్ స్ట్రాల్ కప్పు వాడడం ద్వారా మహిళల్లో వచ్చే క్యాన్సర్లను తగ్గించవచ్చని సైబర్ నేరాల గురించి వివరించారు. ఈకార్య క్రమం లో వి.వో.ఏ: సంధ్యారాణి కార్యదర్శి వసంత కోశాధికారి వెంకటలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.




## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### డిఎం హెచ్ఓ డాక్టర్ మురళీధర్





**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తిరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను పేర్చి ఆరోగ్య సిబ్బంది ఆడి పాడి సందడి చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా చాలా ఉత్సాహంగా జరుపుకునే సాంప్రదాయం ఉందని తెలిపారు. నిజాం విముక్తి పోరాటంలో బతుకమ్మ ఉత్సవాలు ప్రజలకు పోరాట వేదికగా మారి సమైక్యంగా పోరాటం చేసేందుకు ఎంతో దోహదం చేసిందని తెలిపారు. ఉత్తమ బతుకమ్మలు తయారుచేసిన వైద్యులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, వైద్యాధికారులు డాక్టర్ జ్వలిత, డాక్టర్ ప్రియాంక,డాక్టర్ మానస, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జూనియర్ సివిల్ కోర్టు జూనియర్ అసిస్టెంట్‌గా గోనె రాజేష్ ఖన్నా

**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి ):** కోరుట్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది గోనె రాజేష్ ఖన్నాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అసిసింట్ గవర్నమెంట్ ఫ్లీడర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోరుట్ల పట్టణానికి చెందిన రాజేష్ కన్నా 2008లో న్యాయవాది వృత్తిలో ప్రవేశించి, పలు సివిల్ క్రిమినల్ కేసులు వాదించారు. మూడు సంవత్సరాలు గవర్నమెంట్ తరపున పలు సివిల్ కేసులు వాదించారు. తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు, ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, లీగల్ ఇంచార్జ్ కస్తూరి రమేష్, మండల అధ్యక్షులు కటకం రాజం, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, న్యాయవాద మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షుడిగా కుసనపల్లి రాజేందర్

**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా కుశనపెల్లి రాజేందర్ ను నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంగర్ల కమలాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు నియమకపు పత్రాన్ని ఆయన రాజేందర్ కు అందజేశారు. అనంతరం కమలాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో జరిగే అక్రమాలను సమాచార హక్కు చట్టం ద్వారా వెలికి తీస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పాడలన్నారు. విద్యార్థి, ప్రజా ఉద్యమాల్లో అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన కుశనపెల్లి రాజేందర్ సమాచార హక్కు రక్షణ చట్టం-2005 లోనూ రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం నేటి నుండే అమలులోకి వస్తుందన్నారు.

# లబ్ధి దారుల ఇంటివద్దకే చెక్కులు

- లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి 132 చెక్కులు అందజేత

- సీఎమ్ఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి మండలములకు చెందిన సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కుల ను తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లబ్ధిదారుల వారి గ్రామం వద్దకే వచ్చి చెక్కులు అందజేయడం జరిగింది. ఇందులో రామగిరి మండలంలో రామయ్యపల్లి(బుధవారం పేట), లద్నాపూర్, రాజాపూర్, ఆదివారం పేట, బేగంపేట, నవాబ్ పేట, నాగ పెల్లి, రత్నాపూర్, పన్నూరు, సెంటనరీ కాలనీ, కల్వచర్ల, పెద్దంపేట్, సుందిళ్ల, మంగళపల్లి, సింగిరెడ్డిపల్లి, జల్లారం, చందనాపూర్ గ్రామ 63 చెక్కులను, పాలకుర్తి మండల





రానాపూర్ , కన్నాల ,జీడీ నగర్ 22 చెక్కులు, కమాన్ పూర్ మండల కమాన్ పూర్ , జులపల్లి, గుండారం, సిద్దిపల్లి,శలపల్లి,నాగారం , పెంచికళ్ పేట, రొంపి కుంట, పేరా పల్లి41చెక్కులను నేరుగా లబ్ధిదారి చేతికి అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని పాలకుర్తి మండలానికి సీఎమ్ఆర్ఎఫ్-9,కల్యాణ లక్ష్మి-13 చెక్కులు, కమాన్ పూర్ మండలానికి సీఎమ్ఆర్ఎఫ్-25, కల్యాణ లక్ష్మి-16 చెక్కులు, రామగిరి మండలానికి సీఎమ్ఆర్ఎఫ్-35, కల్యాణ లక్ష్మి-28 చెక్కులు, మంజూరు చేసి ఇప్పించారు. మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు. ఈ చెక్కులను మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి ప్రభుత్వ వ్యక్తిగత (పిఏ) సహాయకులు ఆకుల చంద్రశేఖర్ వారి గ్రామానికి వెళ్లి వారి ఇంటి వద్ద ఈ చెక్కులు అందజేశారు.





## యూరిక్ యాసిడ్‌తో ఇబ్బంది పడుతున్నారా?

### ఈ మూలికలతో చేసిన టీ తాగితే చిటికెలో ఉపశమనం



హై బ్లడ్ యూరిక్ యాసిడ్ లెవెల్స్ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు, శరీరంలో టాక్సిన్స్ స్థాయి కూడా పెరుగుతుంది. యూరిక్ యాసిడ్ శరీరంలోని ప్యూరిన్స్ అనే పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుంది. రక్తంలో అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలు ఉంటే అనతి కాలంలోనే మూత్రపిండాల సమస్యలను కలిగిస్తాయి. వాటి పనితీరును దెబ్బతీస్తుంది. కిడ్నీలో యూరిక్ యాసిడ్ చేరితే అవి సరిగ్గా పని చేయవు. చేతులు, కాళ్ల వాపులు, కాళ్ల నొప్పులు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి యూరిక్ యాసిడ్ స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి, గౌట్ సమస్యను నివారించడానికి సరైన ఆహార నియమాలు అనుసరించాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పసుపులో కర్కుమిన్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉంటుంది. ఇన్ఫ్లమేటరీ సమస్యలను దూరం చేయడంలో పసుపు ఉపయోగపడుతుంది. పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇది కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. యూరిక్ యాసిడ్ రోగులు ప్రతిరోజూ ఉదయం కొద్దిగా పసుపు, చెరకు బెల్లం తింటే మంచిది. యూరిక్ యాసిడ్ నివారించడంలో అల్లం కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఇందులో అధికమే. ప్రతిరోజూ కనీసం రెండు కప్పుల అల్లం టీ తాగాలి. ఇది జీర్ణ సమస్యలను పరిష్కరించడంతోపాటు నొప్పిని కూడా తగ్గిస్తుంది. ధనియాలు కూడా యూరిక్ యాసిడ్ నిరోధించడానికి చాలా బాగా పనిచేస్తాయి. కాబట్టి ధనియాలు ఉడికించి తయారు చేసిన టీ తీసుకుంటే ఈ సమస్య తగ్గుముఖం పడుతుంది. ఈ గింజలు నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగినా ప్రయోజనం ఉంటుంది.



# డైట్ సోడాలతో ఆరోగ్యానికి ముప్పు



డైట్ సోడా తాగడం వల్ల స్ట్రోక్ రిస్క్ మూడు రెట్లు పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు. డైట్ సోడాలో కేలరీలు లేదా చక్కెర ఉండదనే ప్రచారం అవాస్తవం అంటున్నారు. వాస్తవానికి ఇదొక కార్బొనేటేడ్ సిరప్ అంటున్నారు. కృత్రిమంగా, మిస్టరీ ఇన్ గ్రీడెంట్స్ తో తయారు చేసిందని నిపుణులు అంటున్నారు. క్యాలరీల వినియోగాన్ని నియంత్రించే శరీర సహజ సామర్థ్యాన్ని కృత్రిమ స్వీటెనర్లు దెబ్బతీస్తాయి. ప్రేవుల్లో బ్యాక్టీరియను మార్చేస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని ఏమార్చేస్తాయి. డైట్ సోడాలో ఉండే ఆర్టిఫిషియల్ స్వీటెనర్లతో ఆకలి పెరిగి తీపి పదార్థాలను అధికంగా తీసుకునేలా ప్రేరేపిస్తాయి. దీంతో శరీర బరువు పెరిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. డైట్ సోడాలకు ప్రత్యామ్నాయంగా మంచినీరు, హెర్బల్ టీలు, సహజమైన ఫ్లేవర్డ్ వాటర్ తీసుకుంటే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరోవైపు డైట్ సోడాలతో టైప్ 2 డయాబెటిస్ ముప్పు పొంచి ఉందని పరిశో ధకులు హెచ్చరిస్తున్నారు. రోజుకు ఒక్క డైట్ డ్రింక్ తాగడం వల్ల ప్రాణాంతక స్ట్రోక్ వచ్చే అవకాశాలు మూడు రెట్లు పెరుగుతాయని పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాదు డిమెన్షియా ముప్పు కూడా ఉన్నట్లు వెల్లడిం చారు. అయితే దీనిపై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. డైట్ సోడాలు ఎక్కువగా తీసుకునే వారిలో ఊబకాయం, మధుమేహ ముప్పు, హృద్రోగ ముప్పు పెరిగే అవకాశం ఉందంటున్నారు. అంతేకాదు.. కిడ్నీ దెబ్బతినే అవకాశం కూడా పొంచివుందని చెప్పారు. ఎముకల బలహీనం, దంత సమస్యలు, జీర్ణ సమస్యలు కూడా వెంటాడే ప్రమాదం ఉంది.

# టొమాటో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది

**సాధారణంగా అన్ని ఇళ్లలోని వంట గదుల్లో ఉపయోగించే కూరగాయలలో టొమాటో ఒకటి. ఇందులో విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్, విటమిన్-కె పుష్కలంగా ఉంటాయి. టొమాటో అన్ని రకాల వంటలకు ప్రత్యేక రుచిని అందించడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో ఉండే వివిధ పోషకాలు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అధిక రక్తపోటుకు గురయ్యే వారు కూడా ఎలాంటి భయం లేకుండా ఈ కూరగాయలను తీసుకోవచ్చు. టొమాటోలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు పెరగదు. ఈ కూరగాయలను తీసుకోవడం వల్ల కలిగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలను గురించి ఇక్కడ తెలుసుకోండి..**

**చర్మానికి మేలు చేసే టమాట...**
మనం రోజూ తీసుకునే ఆహారంలో టమోటా చేర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. టమోటాలు తినడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇంతులో తక్కువ క్యాలరీలు, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల శరీర ఆరోగ్యానికి ఇది మంచి ఆహారం అని నిపుణులు చెబుతున్నారు. టమాటాలను రెగ్యులర్‌గా తింటే వాటిలోని పీచు పదార్థం ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. తద్వారా ఆరోగ్యానికి హాని కలిగించే చిరుతిళ్లు తినడానికి అవకాశం ఉండదు.

**క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది...**
టమాటాలో లైకోపీన్, పొటాషియం, విటమిన్ సి బిపిని నియంత్రించడంలో ఉంచుతుంది. ధమనుల పనితీరును మెరుగు పరచడంలో కూడా ఉపయోగ పడతాయి. ఇందులోని లైకోపీన్ కొన్ని రకాల క్యాన్సర్‌లను తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. టమాటాలో బీటా కెరోటిన్ కూడా ఉంటుంది. ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ కణితుల పెరుగుదలను నిరోధిస్తుంది. అలాగే టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. టమాటా చర్మాన్ని రక్షించడానికి చాలా ఉపయోగపడుతుంది. టమోటాలలోని పోషకాలు



'ఫ్రీ రాడికల్స్' తటస్థీకరించడం ద్వారా, సెల్యులార్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఆరోగ్యానికి మంచిది కదా అని మరీ ఎక్కువగా తీసుకోకుండా తటస్థంగా తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## అరటిపువ్వు వడ

**కావలసిన పదార్థాలు**

అరటి పువ్వు: ఒక కప్పు, శనగపప్పు: ఒక కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి(పెద్దది), వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, అల్లం: అంగుళం ముక్క, జీలకర్ర, సోంపు: ఒక టీస్పూన్ చొప్పున, కరివేపాకు: రెండు రెబ్బలు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** శనగపప్పును కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టాలి. అరటిపువ్వును ఒలిచి అరగంటపాటు ఉప్పునీళ్లలో నానబెట్టి చిన్నగా తరిగి పెట్టుకోవాలి. మిక్సీ జార్‌లో శనగపప్పు, పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం, జీలకర్ర, సోంపు, ఉప్పు వేసి కాస్త బరకగా గ్రైండ్ చేయాలి. పప్పు మిశ్రమాన్ని గిన్నెలో వేసి చిన్నగా తరిగిన ఉల్లిగడ్డ, అరటిపువ్వు, కరివేపాకు వేసి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేతిలో వడల్లా ఒత్తుకుని దోరగా కాల్చుకుంటే అరటిపువ్వు వడలు సిద్ధం.



# ఆవని

## ఎలాంటి ఆహారం ఊబకాయాన్ని ఎక్కువగా పెంచుతుంది?

ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయం ఉన్నవారి సంఖ్య వేగంగా పెరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఇది వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి వస్తుంది. కోవిడ్ మహమ్మారి నుండి ఈ తీవ్రమైన వ్యాధి పిల్లలను చాలా ప్రభావితం చేసింది. అందువల్ల పిల్లలు, యువత దీని నుండి సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని డబ్ల్యూహెచ్‌వో సూచిస్తోంది. ఊబకాయం కారణంగా మానవ రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అదే సమయంలో అవయవ వైఫల్యం సమస్య కూడా పెరుగుతుంది. మనం ఎలాంటి ఆహారం ఊబకాయాన్ని పెంచుతుందో తెలుసుకుందాం.

**ఊబకాయం అంటే ఏమిటి?...**
స్థూలకాయం సాధారణంగా శరీరంలో చాలా కొవ్వు పేరుకుపోయి ఉంటుంది. పెద్దవారిలో ఊబకాయానికి 30 లేదా అంతకంటే ఎక్కువ సాధారణ ప్రమాణం. ఊబకాయం తీవ్రమైన వైద్య పరిస్థితుల ప్రమాదాన్ని పెంచుతుంది.



చికిత్సలో మీ ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, మానసిక ఆరోగ్య మార్పులు ఉంటాయి. కొవ్వు ఎక్కువగా ఉండే జంక్ ఫుడ్ లాంటి క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. ఊబకాయానికి అతి పెద్ద కారణం

**1. ప్యాకేజ్డ్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం...**
బాల్యంలో ఊబకాయం అనేక వ్యాధులకు కారణమవుతుంది. దీని వల్ల చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. భారతీయ పిల్లల ఆహారపు అలవాట్లలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వారు ఎక్కువ ప్యాక్ చేసిన ఆహారాన్ని ఉపయోగిస్తారు. ఇలాంటి ఆహారం వల్ల లావుగా మారి వివిధ రకాల సమస్యలు వెంటాడుతాయి. పాశ్చాత్య దేశాల కంటే భారతదేశంలో పిల్లలకు ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో చక్కెర ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది పిల్లలలో స్థూలకాయానికి ప్రధాన కారణంగా మారుతోంది.

**2. జంక్ ఫుడ్స్...** ఈరోజుల్లో బిజీ లైఫ్ స్టైల్ వల్ల చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు జంక్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్ తినిపిస్తున్నారని, దీంతో సమతుల ఆహారం తీసుకోలేక, పౌష్టికాహారం అందక వారిలో స్థూలకాయం పెరిగిపోతుందన్నారు. పిల్లల్లో స్థూలకాయం పెరగడం వల్ల వారి మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.

ఊబకాయం నుండి పిల్లలను రక్షించాలంటే..
- ప్యాక్ చేసిన, జంక్ ఫుడ్స్ తినడం మానుకోండి
- మీ ఆహారంలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్‌లను అందించండి.
- పచ్చి కూరగాయలు, తాజా పండ్లను తినిపించండి.
- పిల్లలకు ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినిపించండి.
- రోజులో వీలైనంత ఎక్కువ నీరు తాగడానికి ప్రోత్సహించండి

బాల్యంలో స్థూలకాయం చాలా రోగాలను కలిగిస్తుంది. దీని వల్ల చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఊబకాయం వల్ల పిల్లల్లో డిప్రెషన్ కూడా పెరుగుతుంది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందిస్తున్నాము. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# మార్కెట్

## మరిన్ని చిక్కుల్లో ఓలా ఎలక్ట్రిక్..



విద్యుత్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మరిన్ని చిక్కులు ఎదుర్కోబోతున్నట్లు తెలుస్తోంది. వాహనదారుల ఫిర్యాదులకు సంబంధించి సంస్థ కార్యకలాపాలు, సేవలపై రవాణా శాఖ స్వయంగా విచారణకు ఆదేశించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ వారంలోనే ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడంతో పాటు ఓలా ఎలక్ట్రిక్ నుంచి కూడా సమగ్ర నివేదిక కోరే అవకాశం కూడా ఉందని సంబంధిత వర్గాలు ఓ ఆంగ్ల మీడియాకు తెలిపాయి. ఇప్పటికే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నుంచి ఓలా ఎలక్ట్రిక్‌కు నోటీసులు అందిన వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలపై సీసీపీఏ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనిపై 15 రోజులుగా వివరణ ఇవ్వాలని సూచించింది. దీనిపై స్పందించిన ఓలా.. తమ ఆర్థిక వ్యవహారాలపై గానీ, తమ రోజువారీ కార్యకలాపాలపై గానీ దీని ప్రభావం ఉండబోదని పేర్కొంది. మరోవైపు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ కమ్రా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం వేళ సీసీపీఏ నోటీసులు జారీ చేయడం గమనార్హం. మరోవైపు 'సోషల్ వార్' మూలంగా కంపెనీ షేర్లు సోమవారం క్షీణించాయి. మంగళవారం ఉదయం నష్టాల్లోకి వెళ్లినప్పటికీ తర్వాత కోలుకుని లాభాల్లో ముగిశాయి.

## గూగుల్ 'వెరిఫైడ్ బ్యాడ్జ్'.. ఇక ఫేక్ వెబ్‌సైట్లకు చెక్!




ప్రముఖ సెర్చ్ ఇంజిన్ 'గూగుల్'లో జనాలు ఏ అంశం గురించి సెర్చ్ చేసినా.. కొన్నిసార్లు దాని తాలూకా నకిలీ ఖాతాలు దర్శనమిస్తుంటాయి. చాలా మంది నకిలీ ఖాతాలనే వినియోగిస్తుండడంతో.. హ్యాకర్లు రెచ్చిపోతున్నారు. దాంతో బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఫేక్ వెబ్‌సైట్లకు చెక్ పెట్టేందుకు గూగుల్ రంగంలోకి దిగింది. సెర్చ్ రిజల్ట్స్‌లో కనిపించే ఫలితాలకు 'వెరిఫైడ్ బ్యాడ్జ్' అందించేందుకు సిద్ధమైంది. కంపెనీలకు సంబంధించిన అధికారిక ఖాతాలను గుర్తించేందుకు కొత్త ఫీచర్ తీసుకొచ్చేందుకు మేం ప్రయత్నిస్తున్నామని, ప్రస్తుతం గూగుల్‌లోని వెబ్‌సైట్ల పక్కనే చెక్ మార్క్‌లను చూపించేలా పరీక్షలు నిర్వహిస్తున్నాం అని గూగుల్ అధికారులు తెలిపారు. గూగుల్ సెర్చ్ ఫలితాల్లో మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా, ఎపిక్ గేమ్స్, యాపిల్ కంపెనీల అధికారిక సైట్ లింక్ పక్కన బ్లూ వెరిఫైడ్ బ్యాడ్జ్ కనిపిస్తోందని 'ధ వెర్జ్' ధృవీకరించింది. అయితే టెస్టింగ్ దశలో కొందరు యూజర్లకు మాత్రమే ఈ ఫీచర్ అందుబాటులో ఉంటుందట. ప్రస్తుతానికి పరిమిత సంఖ్య ఖాతాలతో ఈ ఫీచర్‌ను గూగుల్ పరీక్షిస్తోంది. వెరిఫైడ్ బ్యాడ్జ్‌లతో ప్రయోగాలు చేయడం గూగుల్‌కు ఇదే మొదటిసారి కాదు. మెసేజ్ ఐడెంటిఫికేషన్ కోసం బ్రాండ్ ఇండికేటర్స్‌పై రూపొందించబడిన ఇదే విధమైన ఫీచర్‌ను 'జీమెయిల్'కు ఆపాదించింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సప్‌ల్లో అధికారుల ఖాతాను గుర్తించేందుకు వెరిఫైడ్ బ్యాడ్జ్‌లు అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇకపై ఇకపై అలాంటి సదుపాయమే గూగుల్ సెర్చ్ రిజల్ట్స్‌లోనూ కనిపించనుంది.

# హీరో మోటోకార్ప్‌కు షాకిచ్చిన హోండా!

పండుగ సీజన్ వేళ ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ 'హీరో మోటోకార్ప్'కు మరో ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ 'హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా' షాక్ ఇచ్చింది. సెప్టెంబర్ నెలలో నమోదైన రిటైల్ విక్రయాల్లో హీరోను హోండా దాటేసింది. దేశంలోనే అత్యధిక ద్విచక్ర వాహనాలు విక్రయించిన కంపెనీగా హోండా అగ్రస్థానంలో ఉంది. గత నెల రిటైల్ సేల్స్‌కు సంబంధించిన గణాంకాలను ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ వెల్లడించింది. సెప్టెంబర్‌లో హోండా 62,537 యూనిట్ల విక్రయాలతో 27.73 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు హీరో 22.54 శాతం వాటాతో రెండో స్థానంలో నిలిచింది. ఈ రెండు కంపెనీలు తమ నెలవారీ రిటైల్ విక్రయాలు తగ్గడం విశేషం. టీవీఎస్ మోటార్, బజాజ్ ఆటో, సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా టాప్-5లో నిలిచాయి. ఈ ఐదు సంస్థలు కలిపి 86.57 మార్కెట్ వాటాను కలిగి




ఉన్నాయి. అయితే హోల్‌సేల్ విక్రయాల పరంగా హీరో మోటోకార్ప్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 2.96 లక్షల యూనిట్లను హీరో హోల్ సేల్‌గా విక్రయించింది. హోల్‌సేల్ విక్రయాలు ఈ సంవత్సరానికి 18.75 శాతం పెరిగింది. హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా 2.92 లక్షల యూనిట్లతో రెండో స్థానంలో ఉంది.


# ఓపెన్‌ఏఐ నుంచి కీలక ఉద్యోగుల వలసలు..

చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐలో కీలక పదవుల్లో ఉన్న ఉద్యోగులు వరుసగా రాజీనామా చేస్తున్నారు. మొన్నటి వరకు కంపెనీ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన మిరా మురాటి రాజీనామా చేయగా.. తాజాగా ఎగ్జిక్యూటివ్‌గా విధులు నిర్వర్తిస్తున్న టిమ్ బ్రూక్స్ తన పదవినుంచి వైదొలిగారు. ఓపెన్‌ఏఐ నుంచి నిష్క్రమించి గూగుల్ డీప్‌మైండ్‌లో చేరారు. ఓపెన్‌ఏఐ నుంచి వైదొలగుతున్నట్లు టిమ్ బ్రూక్స్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. వీడియో జనరేషన్ సంబంధిత విభాగాల్లో పనిచేసేందుకు గూగుల్ డీప్‌మైండ్‌లో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. గూగుల్‌లో పనిచేసేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు వివరించారు. "సోరాను తీసుకురావడం కోసం ఓపెన్‌ఏఐలో రెండేళ్లు విధులు నిర్వహించాను. అది చాలా అద్భుతమైన అనుభవం. నాతో పనిచేసిన వారందికీ ధన్యవాదాలు" అంటూ టిమ్ సామాజిక మాధ్యమం ద్వారా తెలిపారు. డీప్‌మైండ్ సీఈఓ డెమిస్ హస్సాబిస్.. టిమ్‌ను సంస్థలోకి స్వాగతించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్స్ట్-టు- వీడియో జనరేటర్‌ను మోడల్ సోరాను తీసుకురావడంలో టిమ్ బ్రూక్స్ కీలకంగా వ్యవహరించారు. వీడియో మోడల్స్‌ను తీసుకొచ్చే బృందానికి ఆయన నాయకత్వం వహించారు. 2023 ఫిబ్రవరిలోనే సోరా అందుబాటులోకి వచ్చింది. యూజర్ ఇచ్చిన ప్రాంప్ట్ ఆధారంగా హై డీటెయిల్స్ కలిగిన 60 సెకన్ల వీడియోను సోరా క్రియేట్ చేయగలదు. అయితే దీని వినియోగంలో అనేక సాంకేతికత సమస్యలు ఎదురయ్యాయి. ఒక్క నిమిషం వీడియోను రూపొందించడానికి ఏకంగా 10 నిమిషాలు సమయం పట్టేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కంపెనీ చర్యలు చేపడుతున్న సమయంలో టిమ్ బ్రూక్స్ నిష్క్రమించడం గమనార్హం.




# లాభాల్లో ముగిసిన మార్కెట్లు

## ఆరు రోజుల తర్వాత నష్టాలకు బ్రేక్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో మొదలైన స్టాక్ మార్కెట్లు చివరకు లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఆరు రోజుల నష్టాలను అధిగమించి వృద్ధిని నమోదు చేశాయి. ఇవాళ ఉదయం హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మార్కెట్లు ప్రారంభంలో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. చివరకు హర్యానా ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో మార్కెట్లో లాభాల్లో పయనించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 80,826.56 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,763.28 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 584.81 పాయింట్ల లాభంతో 81,634.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 217.40 పెరిగి.. 25,013.15 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,884 షేర్లు పురోగమించగా.. 895 షేర్లు పతమయ్యాయి. నిఫ్టీలో ట్రెంట్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎంఅండ్‌ఎం టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. టాటా స్టీల్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, టైటాన్ కంపెనీ, జెడబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. మెటల్ మినహా అన్ని రంగాల సూచీలు ఆటో, బ్యాంక్, హెల్త్‌కేర్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, పవర్, టెలికాం, మీడియా ఒకశాతం నుంచి రెండుశాతం వరకు లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు 2శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.5 శాతం పెరిగింది.

## ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం

మెటా ఆధీనంలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సాంకేతిక సమస్యల కారణంగా భారత్‌లో చాలా మంది వినియోగదారులు ఇన్‌స్టా సేవల్లో సమస్యలు ఎదుర్కొన్నారు. మంగళవారం ఉదయం 11:15 గంటల సమయంలో లాగిన్, సర్వర్ కనెక్షన్ వంటి సమస్యలు తలెత్తాయి. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం.. 64 శాతం కంటే ఎక్కువ మంది యూజర్లు యాప్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్యలు ఎదుర్కోగా.. 24 శాతం మంది సర్వర్ కనెక్షన్ ప్రాబ్లమ్‌ను నివేదించారు. తమకు కలిగిన అంతరాయాన్ని పలువురు యూజర్లు ఎక్స్ ద్వారా పంచుకున్నారు. కొందరికి స్క్రీన్‌పై 'సమ్ థింగ్ వెంట్ రాంగ్' వంటి మెసేజ్‌లు దర్శనమిచ్చాయి. దీంతో యూజర్లు అయోమయానికి గురయ్యారు.

# ఆర్థరైటిస్ సమస్య తగ్గాలంటే ఏం చేయాలంటే





**కీళ్ళనొప్పులకి కారణాలు...** ఆస్టియో ఆర్థరైటిస్.. ఇది కీళ్ళలో నొప్పి అనేది సాధారణ రకం. ఆర్థరైటిస్ అనేది ఎముకల మధ్య ఉండే మృదులాస్థిని గట్టిగా మారుస్తుంది. ఆర్థరైటిస్. నెమ్మదిగా పెరుగుతూ వస్తుంది. సాధారణంగా మధ్య వయస్సులో వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది కీళ్ళలో నొప్పి, మంటతో వచ్చే సమస్య. ఇది వచ్చినప్పుడు కీళ్ళు

అధిక బరువు ఉంటే కీళ్ళనొప్పులు.. మీకు కీళ్ళనొప్పులు ఉంటే ముందుగా మీ శరీర బరువు, బీఎమ్ఐ చెక్ చేయండి. మీరు అధిక బరువు ఉంటే, కీళ్ళపై

**ఆర్థరైటిస్ బాడీలో ఎక్కడైనా రావొచ్చు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఎందుకొస్తుంది, తగ్గాలంటే ఏం చేయాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఈ సమస్యని ఎలా తగ్గించుకోవాలో తెలుసుకోండి. అనేక కారణాలతో ఆర్థరైటిస్ సమస్య నుంచి ఎలా రిలీఫ్ అయేందుకు టిప్స్ అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ సేల్ ఎ లాప్‌టాప్స్, స్మార్ట్ వాచీలు, హెడ్‌ఫోన్స్ ఇంకా మరెన్నో వాటిపై భారీ తగ్గింపు ధరలు కీళ్ళనొప్పులు ఉంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇది అన్ని వయసుల వారికి వస్తుంది. చేతులు, పాదాలు, తుంటి మోకాలు, వెన్నెముక ఎక్కడైనా రావొచ్చు. కొంతమందికి ఈ నొప్పి ఎక్కువగా ఉంటే, మరికొంతమందికి వస్తూ పోతుంది. కొన్నిసార్లు కీలు గట్టిగా, నొప్పిగా, చిరాగ్గా ఉండి నొప్పిగా ఉంటుంది. ఉదయాన్నే కీళ్ళు గట్టిగా ఉంటాయి. ఏదైనా ఎక్కువగా పనిచేసినప్పుడు నొప్పి మరింత ఎక్కువగా ఉంటుంది. ఆర్థరైటిస్ ఎక్కువగా ఉంటే ఆ ఇబ్బంది రోజువారీ పనులపై పడుతుంది. దీని గురించి పూర్తి వివరాలు చూస్తే..**

దెబ్బతింటాయి. ఆర్థరైటిస్ అనేది బాధాకరంగా ఉంటుంది. ఈ సమస్య వచ్చినప్పుడు కీళ్ళలో స్ఫటికాలు పేరుకుపోతాయి. దీని వల్ల తీవ్రమైన నొప్పి, వాపు ఉంటుంది. బొటనవేలులో ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్య సాధారణంగా హిప్, మోకాలు, మోచేయి, భుజంలో వస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్స్, దద్దుర్లు, జ్వరం వంటి కదలికల్ని మరీ ఇబ్బందిగా మారుస్తాయి. ఎముకలు విరగడం, బెణుకులు వంటి గాయాలు ఉంటాయి. ఇది సాధారణంగా మోచేయి, మడమ, భుజంపై కనిపిస్తుంది. నొప్పికి ట్రీట్‌మెంట్ ఉండదు. కానీ, రిలీఫ్ కోసం ట్రీట్‌మెంట్ హెల్ప్ చేస్తుంది. కొన్ని సార్లు నొప్పి మందులు తీసుకోవడం, వర్కౌట్స్‌తో తగ్గిపోతుంది. తీవ్రంగా ఉన్నప్పుడు సర్జరీ చేయించుకోవచ్చు. అయితే నొప్పిని కంట్రోల్ చేయడానికి ఎలాంటివి పాటించాలంటే..

వర్కౌట్.. హీటింగ్ ప్యాడ్, ఐస్ ప్యాక్‌ని నొప్పి ఉన్న ప్రాంతంలో పెట్టడం వల్ల రిలీఫ్ ఉంటుంది. ఇలా రోజులో ఎక్కువసార్లు చేయాలి. వేడినీటి కాపడం కూడా హెల్ప్ అవుతుంది.

వర్కౌట్‌తో కీళ్ళనొప్పులు.. వర్కౌట్ అనేది శక్తి, పనితీరుని మెరుగ్గా చేస్తుంది. వాకింగ్, స్విమ్మింగ్, ఏరోబిక్ వర్కౌట్స్ మంచిది. అయితే, వర్కౌట్స్ చేసేముందు మీ డాక్టర్‌ని సంప్రదించండి.

ఒత్తిడి తగ్గించాలంటే బరువు తగ్గండి. కీళ్ళనొప్పులని తగ్గించేందుకు మీ డాక్టర్‌ని కలవండి.

ఎలాంటి ట్రీట్‌మెంట్.. సమస్య ఉన్నవారికి జాయింట్స్‌పై లేపనాలు, జెల్స్ వాడొచ్చు. దీని వల్ల సమస్య తగ్గుతుంది. మందులు సూచిస్తారు. సమస్య తగ్గకపోతే మరో ట్రీట్‌మెంట్ సూచిస్తారు.

డాక్టర్‌ని ఎప్పుడు కలవాలి.. కింది సమస్యలు ఉన్నప్పుడు డాక్టర్‌ని కలవండి.

నొప్పి, జ్వరం, బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలు ఏం ఉన్నా డాక్టర్‌ని కలవాలి. మిమ్మల్ని పరీక్షించిన డాక్టర్ సరైన ట్రీట్‌మెంట్ సూచిస్తారు.

గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

---




పిగ్మెంటేషన్.. ఇది చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్యే. ఈ డార్క్ స్పాట్స్ కారణంగా ముఖం అందవిహీనంగా మారుతుంది. చర్మ కణాల్లోని మెలనోసైట్స్ మెలనిన్‌ని ఉత్పత్తి చేస్తాయి. ఇది చర్మానికి రంగునిస్తుంది. అయితే ఇది చర్మంపై అక్కడక్కడా మరీ ఎక్కువగా ఉత్పత్తవడం వల్ల మచ్చలు ఏర్పడుతుంటాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పులు, వృద్ధాప్యం, మొటిమల మచ్చలు, మనం వాడే సౌందర్య ఉత్పత్తులు, హెయిర్ కేర్ ప్రాడక్ట్స్ పడకపోయినా పిగ్మెంటేషన్ వచ్చే అవకాశం ఉంది. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడానికి మార్కెట్లో అనేక బ్యూటీ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు పిగ్మెంటేషన్ సమస్యను సులభంగా, తక్కువ ఖర్చుతో పరిష్కరిస్తాయి. మన వంటగదిలో సులభంగా లభించే బంగాళదుంప మంగు మచ్చలను తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. బంగాళదుంపలోని విటమిన్లు, మినరల్స్, ఎంజైమ్‌లు డార్క్ స్పాట్స్ తొలగించి, చర్మం తెల్లబడేలా చేస్తాయి. పిగ్మెంటేషన్ ట్రీట్మెంట్ కోసం బంగాళదుంప ఎలా వాడాలో ఈ స్టోరీలో చూద్దాం.?

# బంగాళదుంప ప్యాక్‌తో... పిగ్మెంటేషన్ మాయం..!

బంగాళాదుంప రసం.. బంగాళాదుంపను తొక్క తీసి బ్లెండర్‌లో వేసి పేస్ట్ కింద చేయండి. ఈ పేస్ట్ నుంచి రసం తీసి కాటన్ బాల్స్‌తో ముఖానికి అప్లై చేసుకోండి. ఆ తర్వాత 20 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ప్రతి రోజూ ఇలా చేస్తే.. పిగ్మెంటేషన్ సమస్య త్వరగా తగ్గుతుంది.

బంగాళదుంపు ముక్కలతో.. బంగాళదుంపు చెక్కు తీసి.. సన్నగా గుండ్రంగా కట్ చేసుకోవాలి. బంగాళాదుంప ముక్కలను మీ చర్మంలోని ప్రభావిత






ప్రాంతాలపై కొన్ని నిమిషాల పాటు సున్నితంగా రుద్దండి. ఆ తర్వాత 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. మంచి రిజల్ట్స్ కోసం వారానికి రెండు సార్లు ఇలా చేయాలి.

బంగాళాదుంప, నిమ్మరసం... బంగాళాదుంప చెక్కు తీసి బ్లెండర్‌లో వేసి పేస్ట్ చేయండి. ఆ తర్వాత దాని నుంచి రసం తీయండి. ఆ తర్వాత బంగాళదుంప రసంలో నిమ్మరసం పిండండి. దీన్ని బాగా మిక్స్ చేసి ఈ రసాన్ని ప్రభావిత ప్రాంతాలపై అప్లై చేయండి. దీన్ని 15-20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. పిగ్మెంటేషన్ తర్వగా తగ్గుతుంది.

బంగాళదుంప, తేనె ప్యాక్... బంగాళదుంపను ఉడకబెట్టి, ఆ తర్వాత మెత్తని పేస్ట్‌లా చేయాలి. బంగాళదుంప గుజ్జులో ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి మిక్స్ చేయాలి. ఇది ముఖానికి అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారానిరి రెండు సార్లు చేస్తే.. పిగ్మెంటేషన్ సమస్య దూరం అవుతుంది.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.








# గేమ్ చేంజర్ టీజర్ డేట్ ఛేంజ్

**దసరాకు కాదు... దీపవాళికి అంటూ తమన్ పోస్ట్**

రామ్‌చరణ్- శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్క్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.





# అసలు కథంతా పార్ట్-2లోనే ఉంది

**దేవర దర్శకుడు కొరటాల శివ వెల్లడి**

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన సినిమా 'దేవర'ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి మంచి విజయాన్ని అందుకొని ఎన్టీఆర్ అభిమానుల్లో జోష్ నింపింది. దీనికి కొనసాగింపుగా పార్ట్ 2 రానుందని దర్శకుడు గతంలోనే ప్రకటించారు. తాజాగా కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'దేవర 2' గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. దీంతో అభిమానుల అంచనాలు రెట్టింపయ్యాయి. 'పార్ట్ 2లో జాన్వీ పాత్ర అసాధారణంగా ఉంటుంది. ఆశ్చర్యపోతారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. సినిమా చూసే ప్రేక్షకులు సీట్ ఎడ్జికి వస్తారు. ఒక దర్శకుడిగా నేను పార్ట్ 2 విషయంలోనూ ఎంతో నమ్మకంగా, ఆసక్తిగా ఉన్నాను. కథలో అసలు మలుపు పార్ట్ 2లోనే ఉంది. ప్రతీ పాత్ర హైలో ఉంటుంది. ఎన్టీఆర్ అభిమానులందరికీ ఒక్కటే చెబుతున్నా.. పార్ట్1లో మీరు చూసింది 10 శాతమే.. రెండో భాగంలో 100శాతం చూస్తారు. ప్రతీ పాత్రలో ట్విస్ట్ ఉంటుంది. కొన్ని సన్నివేశాలు మీరు జీవితంలో మర్చిపోలేని అనుభూతిని అందిస్తాయి. ఈ విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. తారక్ నటన గురించి చెప్పాల్సిన అవసరం లేదు. అతడు తన పాత్రకు జీవం పోస్తాడు' అని కొరటాల శివ 'దేవర 2' విషయంలో ధీమా వ్యక్తంచేశారు. ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ కూడా 'దేవర 2' గురించి మాట్లాడిన సంగతి తెలిసిందే. మొదటిభాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్ 2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేసినట్లు చెప్పారు. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో వారి బాధ్యత మరింత పెరిగిందన్నారు. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుందని తెలిపారు. కథ సిద్ధంగా ఉందని.. మెరుగులు దిద్దాలన్నారు. కొరటాల శివ 'దేవర' కోసం ఎంతో కష్టపడినట్లు తెలిపారు. సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'దేవర' ఇప్పటివరకు రూ.466 కోట్లు వసూలు చేసింది.త్వరలో రూ.500కోట్ల క్లబ్‌లోకి చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

# వెంకీ మూవీ సీరియల్ పై శ్రీను వైట్ల ఆసక్తి


రవితేజ హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'వెంకీ' 2004లో విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడమే కాదు.. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అందులోని పలు సన్నివేశాలను తలచుకోవడమే ఆలస్యం ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు పూస్తాయి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ ఏ హీరోతో చేస్తారనే ప్రశ్నకు శ్రీను వైట్ల సమాధానమిచ్చారు. ఆయన తాజా చిత్రం 'విశ్వం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో 'వెంకీ' గురించి మాట్లాడారు. వెంకీ' సీక్వెల్ ఎవరితో చేస్తాననేది చెప్పడం కష్టం. అందులో నటించే హీరో కచ్చితంగా నాకు మంచి స్నేహితుడై ఉండాలి. రవితేజ నాకు మంచి ఫ్రెండ్ కాబట్టి ఆ సినిమా అంత బాగా వచ్చింది. నేను ఏ హీరోతో చేసినా వాళ్లు నాకు స్నేహితులు అవుతారు. అలాంటి రిలేషన్ ఉన్నప్పుడే సినిమా బాగా వస్తుంది. ప్రస్తుతం చాలామంది టాలెంటెడ్ హీరోలు ఉన్నారు. వాళ్లందరూ కామెడీతో అలరిస్తున్నారు. వాళ్లలో ఎవరికైనా దీని సీక్వెల్ సెట్ అవుతుంది. ఒకరి పేరు చెప్పడం కష్టం అని చెప్పారు. 2004 మార్చి 26న విడుదలైన వెంకీ సంచలనం సృష్టించింది. రవితేజ పోషించిన వెంకీ పాత్ర, హీరోయిన్ స్నేహ నటించిన శ్రావణి పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నాయి. హీరో ఫ్రెండ్స్ గ్యాంగ్ అలాగే గజాలాగా బ్రహ్మానందం, బొక్కా సుబ్బారావుగా ఏవీఎస్.. ఇలా ప్రతిఒక్కరూ వారి కామెడీతో అదరగొట్టారు. ముఖ్యంగా ట్రైన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఇప్పటికీ ఈ సినిమా దృశ్యాలు సోషల్ మీడియాలో షేర్ అవుతూనే ఉన్నాయి. దీనికి సీక్వెల్ రావాలని ఎంతోమంది కోరుకుంటున్నారు.






## పుష్ప-2 కోసం శరవేగంగా షూటింగ్


మూడేళ్ళుగా బన్నీ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న చిత్రం పుష్ప 2..అనేక కారణాల వల్ల ఈ సినిమా షూట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ క్రమంలో సినిమా రిలీజ్ డేట్ కూడా రెండు మూడు సార్లు మార్చారు. అందరి అభిమాన స్టార్ హీరోల నుండి సినిమాలు వస్తున్న బన్నీ ఫ్యాన్స్ కళ్ళు మాత్రం కాయలు కట్టాయి. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సుకుమార్ సినిమాని జెట్ స్పీడ్‌లో ముందుకు తీసుకెళ్తున్నాడు. ఓ వైపు గ్లిమ్స్, సాంగ్స్ అప్డేట్స్‌కి మంచి ఆదరణ లభించగా.. మరో రెండు వండర్ ఫుల్ అప్డేట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. పుష్ప మేకర్స్ ఇప్పటికే ఈ సినిమాని డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో షూటింగ్ లో వేగం పెంచిన దర్శకుడు సుకుమార్.. ఫస్ట్ హాఫ్ ఎడిట్ కాపీని లాక్ చేశారట. ఇక సెకండ్ హాఫ్ లో మిగిలి ఉన్న కొన్ని సన్నివేశాల షూట్ కోసం మూడు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇందులో ఒక యూనిట్ రంపచోడవరంలో పని చేస్తుండగా మరో రెండు యూనిట్లు వైజాగ్, యానాంలో పని చేస్తున్నాయి. ఎట్టకేలకు సినిమా రిలీజ్ దగ్గరపడటం, షూటింగ్ చకచకా సాగుతుండటం అభిమానులలో జోష్ పెంచింది. పుష్ప 1లో ఉన్న క్యారెక్టర్లనే ఈ సినిమాలో కొనసాగిస్తుండగా జగపతి బాబు అడిషినల్‌గా యాడ్ అయ్యారు. ఇక సినిమాలో ఒక ప్రత్యేకమైన ఐటమ్ సాంగ్ కోసం మొదట శ్రీలీలను సంప్రదించిన దిశా పటానిని ఓకే చేశారు. అయితే ఈ సినిమాలోని ఒక పోస్టర్ విషయానికొస్తే.. ఎర్ర చందనం వ్యాపారాన్ని చిటికెన వేలుపై నిలబెట్టి చేయడగలడని సూచనగా దాన్ని హైలైట్ చేస్తున్నట్టు వినిపిస్తోంది. సుకుమార్ తెరకెక్కించే ప్రతి సీన్‌కు ఓ లాజిక్, కొన్ని రిఫరెన్స్‌లు ఉంటాయి. 'రంగస్థలం'లో జగపతిబాబు పాత్రకు పాము‌ను రిఫరెన్స్‌గా తీసుకున్నారు. సినిమా ప్రారంభంలో పామును ఏ విధంగా అయితే కొట్టి చంపుతారో అలాగే జగపతిబాబుని కూడా అలాగే కొట్టి చంపినట్లు చూపించారు. మరి ఇప్పుడు అల్లు గోరును హైలైట్ చేయడం వెనుక ఏముందో సుకుమార్ చెబితేనే బాగుంటుంది.




# రజనీకాంత్ సూచనతో ...వేట్టయాన్..కథలో మార్పు

రజనీకాంత్ హీరోగా టి.జె.జ్ఞానవేల్ తెరకెక్కించిన చిత్రం 'వేట్టయన్' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఈ సినిమా కథ గురించి రజనీ ఓ సందర్భంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. టి.జె.జ్ఞానవేల్ మొదట తీసుకువచ్చిన కథకు రజనీ మార్పులు సూచించారట. దానిలో కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయమని కోరారట. కుమార్తె సౌందర్య సిఫార్సు మేరకు రజనీకాంత్ 'వేట్టయన్' కథను విన్నట్లు చెప్పారు. 'టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో వచ్చిన 'జైభీమ్' సినిమా నాకెంతో నచ్చింది. కానీ, గతంలో జ్ఞానవేల్‌తో ఎప్పుడూ మాట్లాడే అవకాశం రాలేదు. 'వేట్టయన్' కథ వినమని సౌందర్య నాకు చెప్పడంతో విన్నాను. బాగుందనిపించింది. అయితే, ఈ సినిమా తీయడానికి చాలా డబ్బు ఖర్చవుతుంది. అందుకే కథలో కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలని కోరాను. 10 రోజుల సమయం అడిగాడు. 'కమర్షియల్ సినిమాగా మారుస్తాను. కానీ, నెల్సన్ దిలీప్‌కుమార్, లోకేశ్ కనగరాజ్‌ల సినిమాగా మార్చలేను. నా శైలిలో ప్రేక్షకులకు నచ్చేలా ఈ కథను మారుస్తాను' అని జ్ఞానవేల్ చెప్పాడు. 'నాకు అదే కావాలి.. లేదంటే లోకేశ్, దిలీప్‌ల దగ్గరకే వెళ్లేవాడిని కదా' అని చెప్పా. 10 రోజుల తర్వాత కథలో మార్పులు చేసి తీసుకొచ్చాడు. అది చూసి నేను ఆశ్చర్యపోయాను' అని రజనీకాంత్ తెలిపారు. ఈ సినిమాకు అనిరుధ్ మాత్రమే సంగీత దర్శకుడిగా ఉండాలని జ్ఞానవేల్ పట్టుపట్టినట్లు రజనీ గుర్తుచేసుకున్నారు. తమిళనాడులో గతంలో జరిగిన ఓ బూటకపు ఎన్‌కౌంటర్ నేపథ్యంతో దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇది రజనీకాంత్‌కు 170వ చిత్రం. ఆయన ఇందులో రిటైర్డ్ పోలీసు అధికారిగా కనిపించనున్నట్టు సమాచారం. అమితాబ్ బచ్చన్, ఫహాద్ ఫాజిల్, రానా, రితికాసింగ్, మంజు వారియర్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. తెలుగులోనూ అదే పేరుతో విడుదల కానుంది.





## అమ్మ దాన్ని డీయాక్టివేట్ చేసింది..: అనన్య పాండే

'కంట్రోల్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బాలీవుడ్ భామ అనన్య పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో నటిగా తన మనసులోని కోరికలను బయటపెట్టింది అనన్య. 'కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకూ చాలా జానర్లలో నటించాను. కానీ రొమాంటిక్ సినిమాలు, హారర్ సినిమాలు, బయోపిక్‌లు ఇప్పటివరకూ చేయలేదు. ఆ తరహా కథలు వస్తే మాత్రం వదులుకోను. అలాగే.. కరణ్‌జోహార్ 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ' సినిమాలో ఓ చిన్న పాత్ర చేశాను. అలా కాకుండా ఆయన దర్శకత్వంలో పూర్తిస్థాయి హీరోయిన్‌గా నటించాలని ఉంది. బాలీవుడ్‌లో నాకిష్టమైన డైరెక్టర్ సంజయ్‌లీలా బన్సాలీ. ఆయన సినిమాలో ఛాన్స్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా. మరి ఈ కోరికలన్నీ ఎప్పటికి తీరతాయో చూడాలి. ప్రస్తుతానికైతే కెరీర్ పరంగా బిజీగా ఉన్నా.' అని చెప్పింది అనన్య. 'చిన్నప్పుడు ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేస్తే మా అమ్మ దాన్ని డీ యాక్టివేట్ చేసింది. 18ఏండ్లు నిండాక మళ్లీ సోషల్‌మీడియాలోకి వచ్చాను. సమయం దొరికినప్పుడు సోషల్ మీడియా ద్వారా అభిమానులతో అభిప్రాయాలు పంచుకుంటూ ఉంటా.' అని చెప్పింది

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com